
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 18, నవంబర్ 2024 | 16 పేజీలు



## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 3 పరీక్షలు

వివరాలు లోపలి పేజీల్లో...



# ఎంసిహెచ్ కిట్ల సరఫరా.. ఎప్పుడో..?

**ఏడాదికాలంగా ఎదురుచూపులే**

**తల్లీ, బిడ్డలకు చేరని ప్రోత్సాహక నిధులు, వస్తువులు**

**జిల్లాలో 783 మంది బాలింతలకు పెండింగ్ కోట్లల్లో పేరుకుపోయిన బకాయిలు**

భువనగిరి, ప్రభాతవార్త

అమ్మకు ఆసరాగా, బిడ్డకు ఆప్యాయతతో ప్రోత్సాహకాలు అందించేందుకు తీసుకొచ్చిన ఎంసీహెచ్ కిట్ (కేసీఆర్ కిట్)ల పంపిణీ గతకొంతకాలంగా నిలిచిపోయింది. సర్కారు దవాఖానల్లో ప్రసవాలు ప్రోత్సహించితల్లీబిడ్డలు ఆరోగ్యంగా చూడడానికి చేయూతనిచ్చే పథకంఆగింది. ప్రసవ సమయంలో ఆసరాగా నిలుస్తుందనుకున్ననగదు అందని ద్రాక్షలా మారింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా ఏడాదికాలంగా పథకం సక్రమంగా అమలు కావడం లేదు.ఎంసీహెచ్ (మదర్, చైల్డ్ హెల్త్) కిట్ల సరఫరాపై ప్రభుత్వ నిర్లక్ష్యంవహిస్తున్నది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 2017, జూలై 20నఈ పథకం ప్రారంభమైంది. ప్రభుత్వం ఈ పకథకం కింద..సర్కారు



2లో...



# రాళ్లుదేలిన.. రహదారులు

**నోళ్లు తెరిచిన గుంతలు**

**నరకయాతనలో ప్రయాణికులు**

**అడుగడుగునా గుంతలు**

**అయినా కళ్లకు గంతలు**



గుండాల, ప్రభాతవార్త:

గుండాల మండలంలోని ప్రధాన రోడ్లన్నీ అడుగడుగునా గుంతలతో నిండిన పోవడంతో వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

2లో...



# లైసెన్స్‌ల జారీకి.. నూతన విధానం

**మున్సిపాలిటీలలో ఆదాయం పెంపునకు చర్యలు**

**జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు**

**వివరాల సేకరణకు కార్యాచరణ**

**దుకాణదారులకు లైసెన్స్ తప్పనిసరి**

ప్రభాతవార్త, సూర్యాపేట

మున్సిపాలిటీలలో ఆదాయం పెంపునకు ప్రభుత్వము నూతన విధానాలకు శ్రీకారం చుడుతుంది. ఆదాయ వనరులు తగ్గుతున్న నేపథ్యంలో ఒకవైపు ప్రభుత్వము మరోవైపు అధికారులు నూతన విధానాలను ప్రవేశపెడుతూ అమలుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రభుత్వం నుండి మంజూరు అయ్యే నిధులు సరిపోవడం లేదు. ఈ క్రమంలోనే మున్సిపాలిటీల పరిధిలో ఆదాయంలో సమకూర్చుకునేలా చూస్తున్నారు. ఎలా ఆదాయ వనరులు పెంచుకోవాలో అన్ని రకాలుగా ఆలోచన చేసి ట్రేడ్ లైసెన్స్ ల జారీకి కొత్త విధానాన్ని అమలు చేసేందుకు నిర్ణయించారు.



2లో...


# వామ్మో.. మందలుగా వీధి కుక్కలు

**ఇంట్లో నుంచి బయటికి అడుగేస్తే హడలే**

**రోడ్ల వెంట ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు**

**చంపడానికి చట్టాలు లేక వాటి క్రూరత్వానికి బలి**

**అధికారులు ఏబిసి అమలుపైనే ఆశలు**



2లో...

మునుగోడు, ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోవీధి కుక్కల బెడద రోజురోజుకూ తీవ్రమవుతోంది. చిన్నపిల్లను పాఠశాలకు వెళ్ళే సమయంలో ఇంట్లోనుంచి బయట కాలు పెడితే చాలు అవి ఎం చేస్తాయోననని ,ఏ క్షణాల వీధికుక్కల ఆగ్రహానికి తమ పిల్లలు

# ఎంసిహెచ్ కిట్ల సరఫరా ఎప్పుడో..?

(మొదటి పేజీ తరువాయి..)

దవాఖాన్లలో కాన్పులు చేయించుకున్న వారికి మగశిశువు పుడితే రూ. 12 వేలు, ఆడ శిశువు జన్మిస్తే రూ.13 వేలుఅం దించేది. ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి జిల్లాలో వేలాదిమందికి ప్రయోజనం చేకూరింది. ఈ ప్రోత్సా హం వల్లకుటుంబీకులు కూడా గర్భిణులను ప్రభుత్వ దవాఖాన్లలో చేర్పించిఅక్కడేకాన్పులుచేయిస్తున్నారు. దీంతో మాతాశిశు మరణా లుచాలా వరకు తగ్గాయి. దీనికి ఎంసీహెచ్ పథకమే కారణం. అలాంటి ఈ కిట్ల పంపిణీ 11 నెలలుగా నిలిచిపోయింది. అధికారంలోకి వ చ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పేరు మార్పుపై చూ పిన శ్రద్ధ కిట్ల పంపిణీపై చూపించడం లేదనే విమర్శలు బలంగావినిపిస్తున్నాయి.జిల్లావైద్యారోగ్యశాఖ అధికారులు ఇప్పటికే ప్రభుత్వానికికిట్ల ఆవశ్యకతపైనివేదికలుపంపించారు. అనేక మందిమహిళలు ఈ కిట్ల కోసం ఎదురు చూస్తున్నారని, కాన్పులతర్వాత కిట్లను అడిగితే దవాఖాన్లలో డాక్టర్లు సమాధానం చెప్పలేని పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొంటున్నారు. 11నెల లకిందటి వరకు దవాఖాన్లలో కాన్పులు అయిన వెంటనే కేసీ కిట్లను అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఇప్పుడు ఆ పరిసితులు కనిపించడం లేదు.కాగ బీఆర్ఎస్ ప్రభుత్వం 2017 జూన్ లో కేసీఆర్ కిట్ పథకాన్ని తీసుకొచ్చింది. ప్రసవం తర్వాత తల్లీబిడ్డకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించడం, వారు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడం దీని ప్రధాన ఉద్దేశం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో బిడ్డలకు జన్మనిచ్చిన మహిళలు ఈ పథకానికి అర్హులు. ఇద్దరికి కంటే ఎక్కువ పిల్లలుంటే దీనికి అనర్హులుగా నిర్ణయించింది. కేసీఆర్ కిట్లో తల్లీబిడ్డలకు అవసరమయ్యే సుమారు రూ.15వే లవిలువైనవస్తువులుఅందిస్తున్నారు. ఇందులో సబ్బులు, బేబీ ఆయిల్, బేబీ బెడ్, దోమల తెర, డ్రెస్సులు, చీరలు, హ్యాండ్ బ్యాగ్, టవల్, న్యాప్కిన్లు, పౌడర్, డైపర్స్, షాంపు, పిల్లలబొమ్మలు తదితర ఐటెమ్స్ ఉంటాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేసీఆర్ కిట్ అనే పేరును తొలగించి, ఎంసీహెచ్ (మదర్ అండ్ చైల్డ్ హెల్త్ కిట్ గా నామకరణం చేసింది.కాగాఅమ్మకు ఆసరాగా, బిడ్డకు ఆప్యాయతతో ప్రోత్సాహకాలు అందించేందుకు తీసుకొచ్చిన ఎంసీహెచ్ కిట్ (కేసీఆర్ కిట్)లు ఏడాదికాలంగానిలిచిపోయాయి. సర్కారు దవాఖానల్లో ప్రసవాలు ప్రోత్సహించితల్లీబిడ్డలు ఆరోగ్యంగా చూడడానికి చేయూతనిచ్చే పథకం నిధులకొరతకారణంగా నిలిచిపోవడంతో లబ్ధిదారులు నిత్యం ప్రభుత్వ ఆసుపత్రిల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు.ఇది ఇలా ఉండగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు చేయించుకున్న లబ్ధిదారులకు నాలుగు విడతలుగా వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జ మఅవుతాయి. గర్భిణికి ఐదో నెలలో తొలిసారిగా రూ.3వేలు, ప్రసవం అయ్యాక కుమార్తె పుడితే రూ.5వేలు, కుమారుడు పుడితే రూ.4వేలు ఇస్తారు. మూడున్నర నెలల వయసులో శిశువుకు ఇంజక్షన్ ఇచ్చే సమయంలో రూ.2వేలు, 9నెలలకు ఇంజక్షన్ ఇచ్చే సమయంలో మిగిలిన రూ.3వేలు చొప్పున అందేవి. కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 2017 నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు 1,16,569 మంది లబ్ధిదారులకు సుమారుగా 34 కోట్ల నాలుగు లక్షల 70 వేల రూపాయలను లబ్ధిదాల ఖాతాలో జమ చేసినట్లు అధికారులకు గణాంకాలు వెల్లడిస్తున్నాయి .ప్రస్తుతం జిల్లాలో 50వేల 102 మంది లబ్ధిదారులకు ఎం సి హెచ్ పథకంలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందాల్సి ఉన్నట్లు తెలుస్తుంది. జిల్లాలో సుమారుగా 783 మంది లబ్ధిదారులకు ఎం సి హెచ్ కిట్స్ అందాల్సి ఉన్నట్లు సమాచ్నార.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎంతో మహోన్నత లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఎం సి హెచ్ కిట్ల పంపిణీ తో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన బాలింతలకు అందాల్సిన ఆర్థిక సాయం బకాయి నిధులను సైతం విడుదల చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రాళ్లు తేలిన రహదారులు

(మొదటి పేజీ తరువాయి..)



రోడ్లు ఛిద్రమవ్వడంతో...ప్రయాణమంటేనే జనంజంకుతున్నారు. వానాకాలంలో పరిస్థితి మరిం తదారుణం. తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రజలు హడలిపోతున్నారు. రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. అడుకో గుంత.. గజానికో గొయ్యిలా మారాయి. గతుకులు, గుంతల రోడ్లపై ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. రోడ్లపై వర్షాకాలంలో అయితే ప్రయాణికుల బాధలు వర్ణనాతీతం. వర్షపు నీరు గుంతల్లో నిలవడంతో ఎక్కడ గుంత ఉందో.. ఏ పక్కన గొయ్యి ఉందో తెలియక వాహన దారులు ప్రమాదాలకు గురైన సంఘటనలు సైతం లేకపోలేదు. అంతర్గత రోడ్ల దుస్థితి మరింత అద్వానంగా మారింది. చినుకు పడితే చాలు గుండాల మండలంలోని ప్రధాన రోడ్లన్నీ చిత్తడిగా మారి వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వర్షాలకు ఉన్న రోడ్లు దెబ్బతింటే.. అప్పటికే ధ్వంసమైన రహదారులు మరిం తఅధ్వానంగా మారాయి. కంకర తేలిన రహదారుల్లో ప్రయాణం అంటేనే వాహనదారుల్లో వణుకు వస్తోంది. ఇదిలా ఉండగా తుర్కలశాపురం నుంచి వయా జామ జామ చెట్ల బావి క్రాస్ రోడ్ వరకు ,గుండాల వయా పెద్ద పడిశాల మీదుగా దేవరుప్పులకు వెళ్లే బీటీ రోడ్డు ,గుండాల నుంచి వయా గంగాపురం మీదుగా సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్ వరకు ,సీతారాంపురం క్రాస్ రోడ్ నుంచి వయా మరిపడిగ మీదుగా సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్డు వరకు ,సీతారాంపురం నుంచి వయా వెల్మజాల నుంచి అనంతారం వెళ్లే రోడ్డు ,జామ చెట్ల బావిక్రాస్ రోడ్ నుంచి అంబాల వెళ్లే బీటి రోడ్లు కంకర తేలి పరమ చెత్త గా తయారయ్యాయి. మండలంలోని పరమ చెత్తగా మారిన రోడ్డు ఏదైనా ఉందంటే అది గుండాల మండలం తుర్కల షాపురం నుంచి జామ చెట్ల బావి క్రాస్ రోడ్డు వరకు వెళ్లే బిటి రోడ్డునే.ఈ రోడ్డు మీది నుంచే నిత్యం మోత్కూర్ మార్కెట్ యార్డ్ కు వందలాదిమంది ప్రయాణం చేయాల్సి ఉంది ఆల చేతిలో ప్రాణాలు పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్న కనికరం చూపిన నాదిలే కరువయ్యారంటూ ఈ రోడ్డు మీద నుంచి ప్రయాణం చేసే ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుండాల నుంచి వయా నూనె గూడెం క్రాస్ రోడ్ నుంచి వస్తా కొండూరు వెళ్లే మట్టి రోడ్డు ఏ కొద్దిపాటి వర్షం చినుకులు వచ్చిన బురదపొలాన్ని తలపించే తరహాలో ఉన్న ఈ రోడ్డుకు మరమ్మతులు చేసే నాధుడే కరువయ్యారు. ఇదే పరిస్థితి జామ చెట్ల భావి క్రాస్ రోడ్ నుంచి కొండాపురం మీదుగా రామారం వెళ్లే మట్టి రోడ్డు సైతం అధ్వానంగా మారింది. నిత్యం ప్రయాణికులకు ప్రాణగండగా మారిన రోడ్ల మరమ్మతులకు సంబంధిత అధికారులు స్పందించి పక్కా మరమ్మతులు చేపట్టాలా ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

# లైసెన్సుల జారీకి నూతన విధానం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ కొత్త విధానాన్ని అమలు చేసేందుకు మున్సిపాలిటీ ల అధికార యంత్రాంగం కసరత్తు చేస్తుంది. మున్సిపాలిటీల పరిధిలో పరిశీలిస్తే ఉన్న దుకాణాలకు లైసెన్సు తీసుకున్న దుకాణాలను పరిశీలిస్తే తేడా వస్తుంది. కొందరు లైసెన్స్ లేకుండానే దుకాణాలను నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఉన్న దుకాణాలు, లైసెన్స్ కలిగిన దుకాణాలను లెక్కిస్తే పొంతన లేకుండా ఉంది. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీల పరిధిలోని ఉన్న వ్యాపార కేంద్రాల వివరాలన్నిటిని సేకరించి ఆన్లైన్లో నమోదు చేసి జియో ట్యాగింగ్ చేసేలా కార్యాచరణ తయారు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. తిరుమలగిరి, నేరేడుచర్ల, కోదాడ, హుజూర్నగర్, సూర్యాపేట మున్సిపాలిటీ లు ఉన్నాయి. ఐదు మున్సిపాలిటీల పరిధిలో 1951 దుకాణదారులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కొన్ని మున్సిపాలిటీలో ఎక్కువ సంఖ్యలో దుకాణదారులు ఉండగా మరికొన్ని మున్సిపాలిటీలలో తక్కువ సంఖ్యలో దుకాణదారులు ఉన్నారు. పట్టణాల్లో పెద్ద సంఖ్యలో దుకాణాలు ఉన్నాయి. తక్కువమంది లైసెన్సు తీసుకోవడంతో ఆదాయంసమకూరడం లేదు. ఒక్కొక్క దుకాణం నుండి సుమారు రెండు వేలకు పైబడి ఫీజు చెల్లించాలి. విభాగాలకు అనుగుణంగా 20 వేల వరకు రుసుము తీసుకుంటున్నారు. తక్కువమంది దుకాణదారులు ఫీజు చెల్లిస్తుండడంతో ఆదాయము తగ్గుతుంది. ఈ క్రమంలోనే ఆదాయ వనరులు పెంచుకునేందుకు ట్రేడ్ లైసెన్స్ గా జారీకి కొత్త విధానాన్ని ప్రవేశపెట్టారు. వేలాది రూపాయలు చెల్లించలేక దుకాణదారులు మున్సిపాలిటీల పరిధిలో అనుమతి తీసుకునేందుకు ముందుకురావడం లేదు. దీంతో క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారానికి యంత్రాంగము ప్రత్యేక దృష్టి సారించింది. క్షేత్రస్థాయిలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. అనుమతులు తీసుకోకుండా దుకాణాల ఏర్పాటు చేసుకొని లక్షల రూపాయలు సంపాదిస్తున్న వారున్నారు. మున్సిపాలిటీలకు రుసుము చెల్లించకుండా యదేచ్ఛగా వ్యాపారం చేస్తూ మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారు. దీంతో ప్రభుత్వ ఆదేశాలతో దుకాణాల ఫోటోలను సేకరించి జియో ట్యాగింగ్ చేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఆ తర్వాత పన్నులు ఎంత చెల్లించాలో నిర్ణయించనున్నారు. దుకాణాల ఫోటోలు తీసి ఆన్లైన్ లో నమోదు చేస్తారు. లైసెన్స్ కూడా కలిగి ఉండాలి. తర్వాత జియో ట్యాగింగ్ ప్రకారం కొలతలు వేసి అందుకు అనుగుణంగా పన్ను ఎంత చెల్లించాలో నిర్ణయిస్తారు. ఇకనుంచి అనుమతులు లేకుండా మున్సిపాలిటీల పరిధిలో దుకాణాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. ఈ క్రమంలోనే అధికారులు నూతన లైసెన్స్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే మున్సిపాలిటీల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా దుకాణాలు నిర్వహిస్తున్న వారు ఎంతో మంది ఉన్నారు. వారికి వెనకాల రాజకీయ అండదండలు ఉండడంతో ఏమీ అనలేని పరిస్థితి నెలకొంది. ఇష్టానుసారంగా దుకాణాలను ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు చేస్తే సహించేది లేదని లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని అధికారులు పేర్కొంటున్నారు. మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు చేపట్టాలంటే ఆదాయ వనరు లు తప్పనిసరి. ప్రభుత్వం నుంచి మంజూరు చేసే వనరులు సరిపోకపోవడంతోనే మరో అడుగు ముందుకేసి ఆదాయ వనరులు సమకూర్చుకునేందుకు ట్రేడ్ లైసెన్స్ విధానాన్ని ప్రభుత్వము అమలు చేసేందుకు నిర్ణయించింది. అధికారులు ఈ విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తే మున్సిపాలిటీలకు ఆదాయ వనరులు సమకూరుతాయి. లేని పక్షంలో నూతన విధానం కూడా నీరు కారిపోయే అవకాశం ఉంటుంది.

# వామ్మో.. మందలుగా వీధి కుక్కలు

(మొదటి పేజీ తరువాయి..)

బలి కావాల్సి వస్తుందోనని తల్లిదండ్రులు భయాంధోళన చెందుతున్నారు. రాష్ట్రంలో అనేకచోట్ల బతికున్న మనుషుల్ని పీకుతిన్న సంఘటనలెన్నో చూశాం.పసి మొగ్గల శరీరాన్ని చీల్చి చెండాడాయి.ఇది ఏ ఒక్క ప్రాంతానికో పరిమితమైన సమస్య కాదు. అన్ని చోట్ల ప్రజలు సాధారణ జీవనానికి ఈ వీధి కుక్కల మందలు ఆటంకంగా మారాయి.ఇప్పుడు యావత్ సమాజానికి పెను ప్రమాదకరమై కూర్చుంది.వీధికుక్కల కాటుకు రేబీస్ వ్యాధి రాకుండా టీకాలు వేయించే పరిస్థితి లేక ప్రజలు భయం గుప్పిట్లో బ్రతుకుతున్నారు. కుక్కలను చంపడానికి చట్టాలు అంగీకరిచంకపోవడంతో ప్రజలు కుక్క కాటుకు బలి కావాల్సిన పరిస్థితి దాపురించింది. గత ప్రభుత్వ హయాంలో వీధికుక్కలపై రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల,జంతు సంరక్షణ బోర్డు నిబంధనలు సమస్య పరిష్కారానికి ప్రతిబంధకంగా మారాయి.దీంతో జిల్లాలో వేల సంఖ్యల్లో వీధి కుక్కలు చిన్నారులు,వృధ్ధులపై దాడులు చేస్తూనే ఉన్నాయి..గతంలో వీధికుక్కలకు ఇంజక్షన్‌లు వేసి నిర్మూలించేవారు.ఇందుకు టెంటర్లు పిలిచి మరీ పనులు అప్పగించేవారు. గతంలో ఇతర ప్రదేశంలో కుక్కలను చంపి ట్రాక్టర్‌లలో మృతదేహాలను తీసుకెళ్లి ఖననం చేసిన ఘటనపై రాష్ట్ర హైకోర్టులో విచారణ చేపట్టింది.దీంతో ఈ విషయంపై స్పందించిన హైకోర్టు వీధి కుక్కలను సంరక్షించాలని, ఇందుకు జాతీయ జంతుసంరక్షణ బోర్డు మార్గదర్శకాలను పాటించాలని ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చింది.దీంతో ప్రభుత్వం గ్రామాలలో ,మున్సిపాలిటీలు,మున్సిపల్ కార్పోరేషన్‌లలో యానిమల్ బర్త్ కంట్రోల్(ఏబిసి) అమలు చేయడం ద్వారా వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నది. వీధి కుక్కలను పట్టుకుని బర్త్ కంట్రోల్ సర్జరీ చేసి రేబిస్ ఇంజెక్షన్‌లు ఇచ్చి తిరిగి వదిలి పెట్టాల్సి ఉంటుంది.

### ఒక చోట పట్టి.... మరోచోట వదలడం:

వీధికుక్కల బెడద తీవ్రమవడంతో గత రెండు మూడు సంవత్సరాలుగా కుక్కలను పట్టేందుకు గ్రామాలు,మండలాల్లో కాంట్రాక్ట్ ఇస్తున్నారు. పట్టిన కుక్కలను ఎక్కడ వదలాలన్నదగ్గరే వివాదం మొదలవుతుంది.జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో పట్టిన కుక్కలను మండల గ్రామా పరిసరాల్లో వదలడంతో ఇక్కడ పునరుద్ధరణ చెంది వీధికుక్కల సంఖ్య పెరిగిపోతుంది.ఈ వీధి కుక్కలు రోడ్ల వెంట వాహనాలకు అడ్డుగా వచ్చి రోడ్డు ప్రమాదాలకు వాహనదారులు గురవుతున్నారు. గ్రామాల్లో వివిద కాలనీల్లోని గ్రామస్తులపై వీధి కుక్కలు దాడి చేయడంతో ప్రమాదానికి గురై నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది వీధికుక్కల దాడులతో వందలాదిమంది తీవ్రంగా గాయపడ్డారు.ప్రతి రోజు మండలంలో ఏదో ఒకచోట వీధి కుక్కలు ప్రజలపై దాడి చేస్తూనే ఉన్నాయి.

### జిల్లాలో ఏబిసి అమలే మార్గం:

గ్రామాలను ,మండలంలోని ప్రజలను రక్షించడానికి నల్లగొండ జిల్లాలో ఉన్నతాధికారులు వీధి కుక్కల నియంత్రణకు యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబిసి ) అమలు చేయడమే ఏకైక మార్గం.జంతు సంరక్షణ బోర్డు నిబంధనల ప్రకారం వీధికుక్కల నియంత్రణకు ఏబీసీ అమలుచేసి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉంది.ఇందుకు ప్రత్యేకంగా క్యాటిల్ షెడ్‌లను ఏర్పాటు చేయాలని, ప్రత్యేకంగా ఏబీసీ అమలుకు థియేటర్,కిచెన్,ప్రిపరేషన్ రూం వంటివి నిర్మించాలి.రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే ప్రగతి నిధులతోపాటు ఇతర నిధులను కూడా వినియోగించి ప్రజలను వీధికుక్కల బారినుండి రక్షించవలసిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు.

# పాల్వాయి వెంకట్ రెడ్డి ఉచిత వైద్య సేవలు అభినందనీయం





### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**పెద్ద అడిశర్లపల్లి 17నవంబర్ ప్రభాతవార్త:** సూర్య హాస్పిటల్ ఎండి, నల్లగొండ లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించడం అభినందనీయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు, ఆదివారం నాడు మండలంలోని వద్దిపట్ల గ్రామపంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రివర్ నిమ్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏ పల్లి వాసి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి తన ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించడం అభినందనీయం అన్నారు, మారుమూల ప్రాంతాలలోని పేద ప్రజల కోసం ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలను అందిస్తున్న రివర్ నిమ్స్ హాస్పటల్ డాక్టర్లను,యాజమాన్యాన్ని ఆయన అభినందించారు, అనంతరం సూర్య హాస్పిటల్ ఎండి, డాక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన నేను నా ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడం నాకు చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు, వద్దిపట్ల చుట్టుపక్కల గ్రామాల నుండి సుమారుగా 450 మందికి ఉచిత వైద్యం పరీక్షలు మందులు ఉచితంగా పంపిణీ చేసిన ట్లు ఆయన తెలిపారు, ప్రాంతంలోని 25 మంది యువకులు రక్తదాన శిబిరంలో ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగింది, మండలంలోని ప్రజలకు ఎలాంటి వైద్య పరమైన సమస్యలు వచ్చినప్పుడు నా వంతుగా వారికి ఉచితంగా వైద్య సేవలు శస్త్ర చికిత్సలు జనరల్ సర్జరీలు చేయడంతో పాటు వారికి సలహాలు సూచనలు చేయడానికి సహకరిస్తానని ఆయన అన్నారు, అనంతరం అంబేద్కర్ యూత్ మరియు గ్రామ ప్రజలు డాక్టర్ పాల్వాయి వెంకటరెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు, పీఏపల్లి మండలంలోని ప్రజలకు సూర్య హాస్పిటల్ నందు డాక్టర్ ఫీజు లేకుండా ఉచితంగా చూడడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్మటి సతీష్ రెడ్డి, మాజీ ఎంపీపీ తేర సత్యనారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడియా నాయక్, మాజీ ఎంపిటిసి నారాయణ, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ నాయక్, సుభాష్ నాయక్, రివర్ నిమ్స్ హాస్పటల్ డాక్టర్లు రాజేష్ రెడ్డి, రాఘువేంద్ర రెడ్డి, కీర్తి, ప్రజ్ఞ, రవీందర్ రెడ్డి, తేజస్వి రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, సుధా రెడ్డి, రాజేందర్, గౌతమ్ రెడ్డి, యువచందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

### ముదిరాజ్ ఆవిర్భా దినోత్సవం వాల్ పోస్టర్ ఆవిష్కరణ ముదిరాజ్ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు వెలుగు రవి



**పెద్ద అడిశర్లపల్లి 17నవంబర్ ప్రభాతవార్త:** ఈనెల 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ, ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు నల్గొండ జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు వెలుగు రవి ముదిరాజ్ గోడ పత్రిక పోస్టర్ ను గుడిపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వెలుగు రవి మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉత్సవాలు, ఈనెల 21 వ తేదీన, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని పల్లె పల్లెకు, ముదిరాజ్ జెండా, ముదిరాజ్ గుండెల్లో చైతన్య జెండా, అనే పేరుతో గ్రామ గ్రామాన ముదిరాజ్ కులస్తులు ప్రతి గ్రామంలో ర్యాలీ తీసి,జెండా ఆవిష్కరణ చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సురబోయిన శ్రీనివాసులు సూరబోయిన మల్లేష్ ,మర్రి కృష్ణయ్య, పిడిగం ఆంజనేయులు, తోకల ఆంజనేయులు, బైరు సైదులు, కోట్ల శ్రీరాములు, శ్రీను, తోకల సత్తయ్య, సైదులు, పిడిగం కృష్ణయ్య, పిడిగం అంజయ్య, నీలం బిక్షమయ్య, నీలం ఎల్లయ్య, నీలం రంగయ్య, తోకల సత్తయ్య, పిడిగం నరేందర్ నిమ్మల శంకర్, పిడిగం ఆంజనేయులు,తాళ గిరి, బుక్క ఇద్దయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థులు ఎంపిక

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 17:*



హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఆకాంక్ష హై స్కూలో చదువుతున్న విద్యార్థులు ఎం.పవన్, బి.రాఘవలు 16, 17, 18 తెలంగాణ రాష్ట్ర స్థాయి 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే మెదక్ జిల్లా చేకుంటా కేంద్రంలో నిర్వహిస్తున్న అండర్ 14 వాలీబాల్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ మేడపల్లి మోహన్ రావు, ప్రిన్సిపాల్ మోదాల రవీందర్,డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ధైద రవీందర్

**కేతేపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలోని మల్లెబోయిన సత్తయ్య గౌడ్ కుమారుడి వివాహ మహోత్సవానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ధైద రవీందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# నేడు కొత్తపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 17:*

అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ఏపీఎం కళావతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దాన్ని కొనుగోలు కేంద్రాన్ని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

# ఘనంగా కాకతీయ కమ్మ సంఘ వన బోజనాలు



**చిలుకూరు, నవంబర్ 17 ప్రభాతవార్త :** మండలకేంద్రంలో కార్తీక కాకతీయ వన బోజన మహోత్సవాలను ఆధివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రామాలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పూర్ణకుంభంతో ర్యాలీ నిర్వహించారు.స్థానిక బోడ్రాయి వద్ద జలాభిషేకం చేశారు. గ్రామ శివారులోని తోటలో ఊసిరి చెట్టు కింద మహిళలు ప్రత్యేక పూజలు చేశారుకార్తీ వన బోజనాల సందర్భంగా నిర్వహించిన పలు సంస్రృత కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘ నాయకులు, కుటంభ సభ్యులు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*మిర్యాలగూడ, నవంబర్ 17 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామ సమీపంలో రెండు రోజుల క్రితం ద్విచక్రవాహనం అదుపు తప్పి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన గౌని యాదగిరి(59) అనే వ్యక్తి గాయాలపాలయ్యాడు. చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని నిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ అదివారం చెందినట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ పి.లోకేష్ తెలిపారు. మృతుని కుమారుడు జనార్ధన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# హామీల అమలులో విఫలం

*నడిగూడెం, నవంబర్ 17, ప్రభాతవార్త.*

రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఆరు గ్యారెంటీలలో మూడు మాత్రమే ముందుకు సాగు తున్నాయని మిగిలిన మూడు గ్యారెంటీ లు అమలుకు నోచుకోవడం లేదన్నారు. ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. రుణమాఫీ కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. రైతు భరోసా వానాకాలం అమలు చేయకపోవడంతో రైతులపై పెట్టుబడి భారం పడిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియ నేటికీ ప్రారంభం కాలేదు అన్నారు. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో ప్రభుత్వము నిర్లక్ష్యం చేస్తుండడంతో ప్రజల నుండి వ్యతిరేకత వస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని 300 రోజులు గడిచిన నేటికి అమలకు నోచుకోవడం లేదన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు జరుగుతాయా అనే సందేహము ప్రజల నుండి వ్యక్తమవుతుందన్నారు. ప్రభుత్వము హామీలను అమలు చేసే విషయంలో నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా కందుకూరి కోటేష్ ఎన్నిక

*నిడమనూర్ నవంబర్17 ప్రభాతవార్త*



నిడమనూర్ మండలం సూరే పల్లి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన నాటి తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని ఆదర్శంగా తీసుకుని అన్నగారిని వర్గాల కోసం నిరంతరం పోరాటాల నిర్వహిస్తుందని అణగారిన వర్గాల కోసం హక్కుల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాటాల నిర్వహిస్తుందని ప్రజలందరికీ న్యాయం జరగాలని త్యాగాలు చేసి అమరులైన అమరుల స్ఫూర్తితో ఉద్యమాలకు ఆకర్షితులై విద్యార్థి దశ నుండి పోరాటాలతో పాల్గొంటున్నానని ఆయన తెలిపారు.

# పలువురిని ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ధైద రవీందర్

**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 17** నకిరేకల్ మండలం నడిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీనాయకుడు రాచకొండ గోవిందు గౌడ్ కుమారుని వివాహ మహోత్సవంలో పాల్గొని వధువు వరులను ఆశీర్వదించిన. ధైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు



# ప్రశాంతంగా గ్రూప్ 3 పరీక్ష

*కోదాడ నవంబర్ 17 ప్రభాతవార్త :*

గ్రూప్ 3 పరీక్ష పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు తెలిపారు. మొదటిరోజు ఆదివారం ఉదయం మధ్యాహ్నం జరిగిన ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు పట్టణంలోని ఒక ఇంజనీరింగ్ కళాశాల వద్ద గ్రూప్ 3 పరీక్ష కేంద్రానికి ముగ్గురు అభ్యర్థులు, ఫార్మసీ కళాశాల వద్ద 9 మంది అభ్యర్థులు నిర్ణీత సమయం ముగిసిన తర్వాత రావటంతో అధికారులు వారిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించలేదు. అదే సమయంలో సూర్యాపేట జిల్లా సబ్ కలెక్టర్ రాంబాబు పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేయడానికి రాగా అభ్యర్థులు సబ్ కలెక్టర్ ని ప్రాదేయపడిన అభ్యర్థులను పరీక్షా కేంద్రానికి అనుమతించలేదు. కాగా అభ్యర్థులు పరీక్షా కేంద్రం వద్దే పడికాపులు రాశారు. కాగా కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 20 పరీక్షా కేంద్రాలు ఉన్నాయి. 7592 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 3132 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 4460 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్టు అధికారులు తెలిపారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 20 మంది అభ్యర్థులు ఆలస్యంగా వచ్చిన కారణంగా పరీక్షా కేంద్రంలోకి అధికారులు



అనుమతించలేదు. సూర్యాపేట జిల్లా సబ్ కలెక్టర్ రాంబాబు, ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ పర్యవేక్షణలో గ్రూప్ 3 మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద డోర్ ఫ్రేమ్,బాడీ మెటల్ డిటెక్టర్ తో క్షుణ్ణంగా పరిశీలించి అభ్యర్థులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించటం జరుగుతుందని తెలిపారు. ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రం లోకి అనుమతించడం లేదనీ, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# రోడ్డు నిర్మాణానికి కలగని మోక్షం

*నడిగూడెం, నవంబర్ 17, ప్రభాతవార్త.*

మండలంలోని నారాయణపురం గ్రామ క్రాస్ రోడ్డు నుండి కిలోమీటర్ దూరం బిటి రోడ్డు నిర్మాణంలో జాప్యం జరుగుతుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డు అధ్వానంగా తయారై రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. కంకర తేలి, గుంటలు పడి రోడ్డుపై ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొంది. నిత్యం ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రోడ్డు అధ్వానంగా ఉండడంతో ఇబ్బందులు తప్పడం లేదు. గత నాలుగు సంవత్సరాలుగా బీటీ రోడ్డు నిర్మించకుండా వదిలేశారు. నిధులు మంజూరైనప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. సిరిపురం నుండి చెన్నకేశవపురం వరకు బీటీ రోడ్డు నిర్మించి మధ్యలో కిలోమీటర్ దూరం వదిలేశారు. నారాయణపురం గ్రామానికి వెళ్లే రహదారి గుంటలు పడి కంకర తేలి ఉండడంతో వాహన చోదకులు కింద పడిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గతంలో పలు పార్టీల నాయకులు బీటీ రోడ్డు నిర్మించాలని ఆందోళనలు చేపట్టారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో రోడ్డు నిర్మాణానికి మోక్షం కలగడం లేదు . నిత్యం ఈ రహదారి గుండా సిరిపురం, వల్ల పురం, నడిగూడెం, కరివిరాల , రామచంద్రాపురం, కోదాడ తదితర గ్రామాలు, పట్టణాలకు వాహనాలు ప్రయాణిస్తాయి. రోడ్డు అధ్వానంగా ఉండడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. పాదా చారులుసైతం నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలిపితే చర్యలు

*నడిగూడెం, నవంబర్ 17, ప్రభాతవార్త*



వాహనాదారులు లారీలు ట్రాక్టర్లు కార్లు ద్విచక్ర వాహనాలు రోడ్డుకు అడ్డగోలుగా నిలుపుతున్నారని అలా ఇష్టానుసారంగా వాహనాలను నిలిపితే చట్టపైన చర్యలు తీసుకుంటామని మండల సబ్ ఇన్స్పెక్టర్ జి అజయ్ కుమార్ తెలిపారు ఆదివారం విలేకరుల సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు నిర్లక్ష్యంగా రోడ్డుకి అడ్డంగా వాహనాలు నిలిపి రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నారని ట్రాక్టర్లు కార్లు లారీలు వరి కోత మిషన్లు ద్విచక్ర వాహనాల ద్వారా ఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తున్నా యన్నారు మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన తెలిపారు వరి కోత మిషన్ డ్రైవర్లు విద్యుత్ లైన్ వైర్లను చూసుకోవాలని రాత్రి సమయంలో వరి కోతను ఆపి మరుసటి రోజు కొనసాగించాలన్నారు రైతులు వద్ద బస్తాలు వరి ధాన్యాన్ని రోడ్డుకి పైన పోయే వద్దన్నారు నిర్లక్ష్యంగా మద్యం మత్తులో వాహనాలు నడపడం రాత్రి వేళలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు అతివేగంగా వాహనాలు నడపవద్దని కుటుంబానికి దూరం కావద్దన్నారు

# ఎమ్మార్పీయస్ మండల అధ్యక్షులుగా సూరిబాబు

*చిలుకూరు, నవంబర్ 17 ప్రభాతవార్త :*



ఎమ్మార్పీయస్ మండల అధ్యక్షులుగా మండలకేంద్రానికి చెందిన ఖ్లైవంగు సూరిబాబు రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన విలేకర్లకు తెలిపారు. ఆదివారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో జరిగిన సమావేశంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ, ఎంఆర్పిఎస్ జిల్లా కో ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగల సమక్షంలో ఈ ఎన్నిక జరిగినట్లు తెలిపారు. మండలంలో ఎంఆర్పిఎస్ ఉద్యమ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# హిందు ముస్లీం ఐక్యతను చాటుకున్న నాగుల్ మీరా

*చిలుకూరు, నవంబర్ 17 ప్రభాతవార్త :*



మండలకేంద్రానికి చెందిన షేక్ నాగుల్ మిరా (వెల్డింగ్ షాప్) ముస్లీం సోదరుడు పవిత్రమైన కార్తీక మాసంలో పాత చిలుకూరు అయ్యప్ప స్వాములు 50 మందికి కొత్త చిలుకూరు పీఠం స్వాములు 50 మంది మాలాదారణ చె సిన 100 మంది స్వాములకు ఆధివారం అన్న ప్రసాదవితరణ చేసి గ్రామంలో మత సామరస్యాన్ని చాటుకున్నాడు. బస్టాండ్ సెంటర్లో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో తానే స్వాములకు సద్ది ఒడ్డిస్తూ హిందూ ముస్లీం ఐక్యతను చాటుకున్నాడు. ఈకార్యక్రమంలో స్వాములు మాదారపు కొండల్, బత్తిని సోమయ్య, ముక్క లక్ష్మీనారాయణ, గుండు వీరబాబు, కాంపాటి రంజీత్, వీరస్వామి, రాంబాబు, సాయి, తదితర స్వాములు పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

**కోదాడ నవంబర్ 17 ప్రభాతవార్త:** ఐక్యంగా పనిచేస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో గ్రామాభివృద్ధి పై నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారం తో ప్రాధాన్యత బట్టి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్లస్థలాలు, విద్యుత్ సమస్యపరిష్కారం, పింఛన్లు, పోస్టల్ లో జీవిత భీమా కల్పించే విదంగా పని చేద్దామని అన్నారు. దీనికోసం గ్రామంలో 10 మందితో కమిటీ వేసినట్లు ఆయన తెలిపారు. అదే విదంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎం డి రఫీ, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఇర్ల నర్సింహారెడ్డి, తుమాటి నాగిరెడ్డి, నారోతమ రెడ్డి, పులి రాజారావ్వు హసన్ అలీ ,మాదాసు నాగరాజు, సిద్ధయ్య, ప్రేమ్చంద్, చంద్రశేఖర్ తదితరులుఉన్నారు.






# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నడిగూడెం, నవంబర్ 17, ప్రభాతవార్త.*

నేడు నడిగూడెం, కరివిరాల, సిరిపురం విద్యుత్ సబ్స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా లో అంతరాయము కలుగుతున్నందున వినియోగదారులు గుర్తించి సహకరించాలని ఏఈ సైదయ్య తెలిపారు. నడిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ రామాపురం ఫీడర్, కరివిరాల సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ కాగిత రామచంద్రపురం ఫీడర్, సిరిపురం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి వల్లపురం ఫీడర్ లలో 11 కెవి లైన్స్ కు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించనున్నందున నేడు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయునట్లు ఏ ఈ తెలిపారు. రామాపురం, ఈకే పేట, కాగిత రామచంద్రపురం, వల్లపురం గ్రామాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయము కలుగుతుందని వినియోగదారులు గుర్తించి సహకరించాలన్నారు.

# ఆకాశ దీపోత్సవం

*నడిగూడెం, నవంబర్ 17, ప్రభాతవార్త.*

స్థానిక శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి ఆకాశ దీపోత్సవ కార్యక్రమం ఘనంగా భక్త శ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక మాసం ప్రారంభమైనప్పటి నుండి ప్రతిరోజు ఆకాశ దీపోత్స వం నిర్వహిస్తుండడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని తిలకిస్తున్నారు. నడిగూడెం, సిరిపురం, రత్నవరం, వేణుగోపాలపురం తదితర గ్రామాల్లోని శ్రీ కోదండ రామస్వామి ఆలయాల్లో ఆకాశ దీపోత్స వ కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తి భావాన్ని చాటు కుంటున్నారు. భక్తులు ఆలయాలకు వచ్చి నూనెను సమర్పించిఒత్తులు వెలిగిచ్చు కున్నారు. ఆకాశ దీపోత్స వంలో నూనెను వేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తీర్థప్రసాదాల విజయవంతం కార్యక్రమం ముగిసింది.

# దీర్ఘకాలిక పంటలతో అధిక ఆదాయం



**మునగాల నవంబర్ 17 ప్రభాతవార్త** దీర్ఘకాలిక పంటలు వేయడంతో రైతులు అధిక ఆదాయాన్ని పొందవచ్చునని గడ్డి పల్లి వ్యవసాయ శాస్త్రవేత్త సిహెచ్ నరేష్ అన్నారు. హైదరాబాద్కు చెందిన జాతీయ వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ మరియు కృషి విజ్ఞాన కేంద్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న వ్యవసాయ పంపిణీదారుల డిప్లమా కోర్సు శిక్షణలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో నూతన విధానాలతో వ్యవసాయం చేస్తున్న అభ్యుదయ రైతు శాఖమూడి అరవింద్ సాగు చేస్తున్న ఖర్జూర మరియు డ్రాగన్ వంటి పంటల సాగును రైతులతో క్షేత్ర సందర్శన నిర్వహించారు అనంతరం రైతులకు వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక విజ్ఞానాలపై అవగాహనను కల్పించారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శంకర్రావు తో పాటు 40 మంది డీలర్లు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలధారులకు అన్నప్రాసదం



**మునగాల నవంబర్ 17 ప్రభాతవార్త** మండల కేంద్రంలో శివారులోని శ్రీ హరిహరసుత అయ్యప్ప దేవాలయం ఆవరణలో గల అన్నప్రసాదం నిర్వ హింపారు సందర్భంగా మాలధారణ భక్తులు 120 మంది అయ్యప్ప మాల ధారులకు అన్నదానం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ళ శీను గురుస్వామి తెలిపారు.అన్నదాన వితరణకు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి గిరి సరస్వతి దంపతుల కుమార్తె వసుధ పుట్టిన రోజు సందర్భంగా 50 కేజీల బియ్యం , స్వీట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. వీరితోపాటు అనంతుల శీను రేణుకా దంపతులు 25 కెజీ బియ్యం ఇచ్చి అన్నదాన వితరణకు సహారించినట్లు ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యేను విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదు

నెక్కొండ, నవంబర్ 17, ప్రభాతవార్త



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని విమర్శించే నైతిక అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం నెక్కొండ ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నెక్కొండ ప్రజల చిరకాల వాంఛైన అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపించింది. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అనే విషయాన్ని ప్రజలందరికి తెలుసు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సిడిఎఫ్ నిధులను కూడా ఖర్చు చేయలేని దద్దమ్మ బిఆర్ఎస్ నాయకులు ఒకరు బియ్యం దొంగ మరొకరు సీఎంఆర్ఎఫ్ చెక్కుల దొంగ మరొకరు పూటకో పార్టీ మార్చే రాజకీయ వ్యభిచారి ఇలాంటి మీరు మా నాయకుడిని గాని మా ప్రభుత్వాన్ని గాని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. భుక్కిన బియ్యాన్ని వడ్డీతో సహా కక్కిస్తాం ప్రోటో కాల్ విషయానికొస్తే మొదటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఓడిపోయిన పెద్ది సుదర్శన్‌రెడ్డి ఏ హోదాలో ప్రారంభోత్సవాలు చేశారు చెప్పాలన్నారు. అదేవిధంగా మాజీ జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న ఏ అర్హతతో నెక్కొండ మండలంలో ప్రారంభోత్సవాలు చేశారో చెప్పాలన్నారు. ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తే ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు. గతంలో మాజీ మంత్రి హరీష్‌రావు నెక్కొండను దత్తత తీసుకొని ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి గెలిచి పది నెలల్లో అమీన్‌పేట నుండి నెక్కొండ రైల్వే స్టేషన్ వరకు సెంట్రల్ లైటింగ్, ఫోర్‌లైన్ రోడ్డు మంజూరి చేశారన్నారు. అదేవిధంగా చంద్రుగొండ క్రాస్ రోడ్డు నుండి ఎల్గూరు వరకు డబుల్ రోడ్డు మంజూరి చేయించిన ఘనత దొంతి మాధవరెడ్డిదన్నారు. నెక్కొండ ఊర చెరువు నుండి పత్తిపాక నుండి సాయిరెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరి చేయించారన్నారు. ఇన్ని అభివృద్ధి పనులు మంజూరి చేయించిన మా ఎమెమ్మెల్య అయినా ఇప్పటికీ నాలుగు సంవత్సరాలు ఇంకా టైం ఉంది మీరు పది సంవత్సరాలలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రామరావు, శిరీష, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు కెవి సుబ్బారెడ్డి, రామారపు రాము, ఎండి అన్వర్‌పాషా, బక్కి నరేష్, తంశెట్టి సాంబయ్య, ముద్దబోయిన శ్రీకాంత్, అశోక్, అమిద్, బోల్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలతోటే సమస్యలు పరిష్కారం

## -సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య

చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



ప్రజా పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) చెన్నారావుపేట, నెక్కొండ, పర్వతగిరి మండల ఏరియా మహాసభను మొగులోజు శారద, పరికి మధుకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి బడా కార్పొరేట్ శక్తులకు కొమ్ము గాస్తుందన్నారు. దేశంలో విద్య, వైద్యం, ఉపాధి పైన దృష్టి పెట్టకుండా ప్రజలపై భారాలు మోపేవిధంగా, నిత్యవసర ధరలు విపరీతంగా పెంచుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా, రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో విఫలమైందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి, మండల కార్యదర్శి నమిండ్ల స్వామి, బిల్లా భూపాల్‌రెడ్డి, ఏనుగుతల నరేష్, మం ఐలయ్య, బొడ్డు రవి, మాదాసి యాకూబ్, కుక్కల సదయ్య, జన్ను రమేష్, కంకర నర్సమ్మ, మొగిళి జనార్ధన్‌రెడ్డి, పెరుమాళ్ల అమరేందర్‌రెడ్డి, కుక్కల సతీష్, పోగుల అశోక్, చింతకింది వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# 19న వరంగల్ రానున్న ముఖ్యమంత్రి

## -విజయోత్సవ సభకు పదివేల

## మందితో తరలిరావాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



ఈ నెల 19న వరంగల్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజాపాలన సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తున్నారని ఆ సభకు పదివేల మంది కార్మికులు, నాయకులు నర్సంపేట నియోజకవర్గం నుండి తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ముఖ్యకర్తలతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఆరు మండలాల పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తిమ్మంపేట హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దుగ్గొండి, నవంబర్ 17, ప్రభాతవార్త



ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకున్న వేళ. మండలంలోని తిమ్మంపేట హైస్కూల్‌లో 2005-2006 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 30మంది విద్యార్థులు పూర్వ విద్యార్థుళ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ముందుగా చదువు చెప్పిన గురువులు మధుసుదన్, అరుణకుమారి, మాధవి, సారంగపాణి, రవీందర్‌రెడ్డి, యాకయ్య, సమ్మిరెడ్డి, సతీష్‌కుమార్‌నలు శాలువాలు, మెమోంటోలతో ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. 19 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని అప్యాయంగా పలకరించుకున్నారు. చదువు నేర్చుకున్న తరగతి గదులను తిరిగి ఒకసారి గతంలో జరిగిన వాటిని నెమరు వేసుకున్నారు. వివిధ స్థాయిలో విద్యార్థులు స్థిరపడ్డారు. ఈ సందర్భంగా మామునూరి విజ్ఞేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకొని సంఖ్యను పెంచుకోవాలన్నారు. విద్యార్థులు సోడ రంజిత్, సంకటి నరేష్, మల్లేష్, గణేష్, విజేందర్, సుమన్, మయ్య అనిల్, అనురాధ, దేవి, మమత, సృజన, రాధిక, లావణ్య, భవాని తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని గురిజాల గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని మేపా సంఘం బాధ్యులు పరామర్శించారు. గ్రామానికి చెందిన మేపా కమిటీ సభ్యులు కొక్కు నరసింహస్వామి తల్లి కొక్కు సమ్మక్క ఇటీవలే మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు మేపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్ అసోసియేషన్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆదివారం దశదిన కర్మ సందర్భంగా హాజరై సమ్మక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి అనంతరం మౌనం పాటించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే కుటంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మెపా కమిటీ సభ్యులు కొక్కు సుమన్, రామకృష్ణ, కొక్కు లింగయ్య, కొక్కు మొగిళి, సంతోషన, సారంగం, సాంబయ్య, ఎంబాడి వెంకటయ్య, ఎంబాడి కుమారస్వామి, ఎదరబోయిన సాంబయ్యలతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

మర్రిగూడ,17నవంబర్,ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాచకొండ యాదయ్య శనివారం మృతి చెందారు. యాదయ్య వృత్తిరీత్యా రెడీమిక్స్ డ్రైవర్ కావడంతో ఆయన పని చేస్తున్న శ్రీ మారుతి రెడీమిక్స్ యజమాని దేవులపల్లి నరేందర్‌రెడ్డి పంపించిన 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తోటి డ్రైవర్లు ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించి అందజేశారు. అందజేసినవారిలో పారంద రమేష్, దేవరాం, వేనేపల్లి శ్రీపతి రావు, పల్లె వెంకటయ్య, పోలెపల్లి శ్రీరాములు, ప్రభుదాస్, బాలకృష్ణ, రవీందర్ ఉన్నారు.

# మహిళాభివృద్ధికి ఎల్లవేళలా ప్రోత్సాహం అందిస్తాం

నార్కట్‌పల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త



భక్తి భావంతో పాటు కళలకు ఎల్లవేళలా ప్రోత్సాహం అందిస్తానని మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామ మాజిసర్పంచ్ కొండూరు శంకర్ అన్నారు. ఆదివారం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో భజన బృందం ఆధ్వర్యంలో సుమారు 50 మంది మహిళలకు భజనలు, కోలాటాలు నేర్పించారు. వీరికి చేయూత నివ్వడానికి ఆయన బృందం నిర్వాహకులకు రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందించి మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని భవిష్యత్తులో వారికి ఉపాధి అందించే ప్రతి విషయంలో ముందు ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో భజన బృందం సభ్యులు చంద రాంబాబు, సారా మల్లేష్, వడ్డేపల్లి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మండలి చైర్మన్, ఎమ్మెల్యే


చిట్యాల, నవంబర్ 17, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన అవినేని రమణయ్య కుమార్తె వివాహానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం లు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. నర్రా మోహన్ రెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, పోకల దేవదాస్, కాటం వెంకన్న, గుడిపాటి లక్ష్మీ నరసింహ జడల చిన్న మల్లయ్య యాదవ్, ఏర్పుల పరమేష్, దేశపాక రాజేష్, ఇబ్రహీం, కోనేటి యాదగిరి, బెల్లి సత్తయ్య తదితరులున్నారు.

# దశదిన కర్మకు హాజరైన పల్లె రవికుమార్‌గౌడ్

మర్రిగూడ,17నవంబర్,ప్రభాతవార్త:



బిఆర్ఎస్ నాయకుడు పొనుగోటి దేశ్‌ముఖ్ తండ్రి పొనుగోటి అంజన్ రావు దశదిన కర్మ కార్యక్రమానికి ఆదివారం తెలంగాణ రాష్ట్ర కల్లు గీత కార్పోరేషన్ మాజి చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ హాజరై అంజన్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర చిల్డ్రన్ కమీషన్ సభ్యుడు పొనుగోటి అంజన్‌రావు, మాజి ఎంపిపి అనంత రాజుగౌడ్, మాజి సర్పంచులు నల్ల యాదయ్య, గౌడ్, చెరుకు లింగం గౌడ్, అయిలివ నర్సింహగౌడ్ పందుల రాములు, తదితరులు పాల్గొన్నారు.




# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ...ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

**చండూరు రూరల్,17నవంబర్,ప్రభాతవార్త:** చండూరు మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపనలు చేశారు.చండూరు మండల పరిధిలోని చామలపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం కళాతోరణం నిర్మాణానికి,సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాన చేశారు.గతంలో నాగమణి అనే యువతి తమ వీధిలో సిసి రోడ్డు లేదని తెలపగా, గ్రామస్తుల కోరిక మేరకు సిసిరోడ్డు పనులు ప్రారంభించారు. గ్రామస్తులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.చండూరు మండలంలోని చొప్పరివారి గూడెంలో 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీశక్తి లోన్ ద్వారా నిర్మించుకున్న ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. మున్సి పాలిటీలోని 9 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న డబల్ సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు,రోడ్డు పూర్తయ్యాక వర్షపు నీరు ఎటు వైపు వెళుతుందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.నీరు సిసి రోడ్డుపై నిలవకుండా డ్రైనేజీలోకి వెళ్లేలా చేయాలని సూచించారు.మున్సిపాలిటీలోని నీటి పైపులైన్ ప్రవహించే దిశ రోడ్డు నిర్మాణం వల్ల భవిష్యత్తులో డ్రైనేజీ వాటర్ నిల్వ ఉండకుండా సజావుగా వెళ్లేలా నిర్మాణం చేపట్టాలని,రోడ్డు మధ్యలో క్రాసింగ్‌ల సంఖ్య పెంచాలని అన్నారు.రోడ్డు నిర్మాణం డ్రైనేజీల చివర వరకు 84 ఫీట్లవరకు ఉంటుందని,మరో 6 ఫీట్లు పెంచితే భవిష్యత్తులో కేబుల్స్‌కు,పైప్‌లైన్‌లు వేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.దీంతో మున్సి పాలిటీకి సంబందిత మాస్టర్ ప్లాన్ తయారు చేయించి భవిష్యత్తు తరాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు.రోడ్డు





నిర్మాణంలో నాణ్యత లేకపోతే సహించేది లేదని,నాణ్యతతో రోడ్డు నిర్మాణం జరగాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు కోరిమి ఓంకారం, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత,మున్సిపాలిటీ కమీషనర్ మున్వర్ అలీ, వెంకటేష్‌యాదవ్,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కౌన్సిలర్లు ,మాజి సర్పంచులు,మాజి ఎంపిటిసిలు, జెడ్పీటిసిలు, మండలంలోని వివద గ్రామాల కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణోత్సవాలు విజయవంతం చేయాలి

### ...మాజి ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు

**చింతపల్లి,17నవంబర్,ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్‌లో నిర్వహించే స్వర్ణోత్సవాలు విజయవంతం చేయాలని మునుగోడు మాజి ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఐ గ్రామశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నల్లగొండ ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామాలనుండి ప్రజా సంఘాల నాయకులు కార్మికులు, మహిళలు, విద్యార్థులు భారీ సంఖ్యలో బహిరంగ సభకు హాజరు కావాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారంలో భారత కమ్యూనిస్టు పార్టీ ముందుంటుందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ పోటీ చేసేందుకు



సిద్దంగా ఉందన్నారు.కార్యకర్తలు గ్రామాల్లో కంకణ బద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు.డిసెంబర్ 30లోపు సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోలె వెంటయ్య,సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజన్‌రావు, కొలుకులపల్లి కొండల్,గోవిందు ప్రసాద్, గుండ్లపల్లి ఇదిరాములు,ఎండి శంషుద్దీన్,ఎండి జావేద్, చింతపల్లి ప్రవీణ్, ఎండి జలాల్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా కురపాటి గణేష్

*చండూరు రూరల్,17నవంబర్,ప్రభాతవార్త:*



నల్లగొండ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన కురపాటి గణేష్ నియమితులయ్యారు.ఈ మేరకు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆయన అందుకున్నారు.నల్లగొండ జిల్లా ఎస్సీ సెల్ సీనియర్ జిల్లా ఉపాధ్యక్షులుగా నాలుగవసారి నియమితు లయిన గణేష్ ఎస్సీ సెల్ బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు చేరవేస్తున్నారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తన పదవికి సహకరించిన ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు,ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నాగరి ప్రీతమ్,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్‌నేత,నల్లగొండ జిల్లా డిసిసి ప్రెసిడెంట్ శంకర్ నాయక్,ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ బోడ స్వామి,జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, చండూరు మండల అధ్యక్షులు కొరిమి ఓంకార్, కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, గుండ్రపల్లి మాజి సర్పంచ్ భూతరాజు ఆంజనేయులులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బంగారిగడ్డ తాజా మాజీ ఎంపిటిసి పల్లె వెంకన్న,మాజి ఎంపిటిసి ఇరిగి రాజు,గుండ్రపల్లి మాజి సర్పంచ్ తీగల సుభాష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్కాల ఎలక్షన్, పార్టీ నాయకులు పడసనబోయిన నాగేష్, పాల్గొన్నారు.

# అంజన్‌రావు సమాజానికి చేసిన సేవలు మరువలేనివి

### ...పల్లా వెంకట్ రెడ్డి

*మర్రిగూడ,17నవంబర్,ప్రభాతవార్త:*



దివంగతులైన పొనుగోటి అంజన్‌రావు సమాజానికి చేసిన సేవలు మరువలేనివని సిపిఐ జాతీయ సమితి సభ్యులు ,మాజి శాసన సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు.ఆదివారం మర్రిగూడకు చెందిన దివంగత పొనుగోటి అంజన్‌రావు దశదిన కర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం,ఎక్స్ వైస్ ఎంపిపి పొనుగోటి విజయరామారావు, సిపిఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి,సహాయ కార్యదర్శి బూడిద సురేష్,కార్యవర్గ సభ్యులు బుర్ర శేఖర్,చెల్లం పాండురంగారావు,ఆకుల రఘుమయ్య, ఎరుకల యాదయ్య, నిరంజన్,కోన్‌రెడ్డి గిరి, కళ్లెం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్‌ఓ ఆకస్మిక తనిఖీ

*మునుగోడు,17నవంబర్,ప్రభాతవార్త:*




మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చే ధాన్యం తేమ 17 శాతం వచ్చేలా ఆరబెట్టుకుని,తాలు,మట్టిపెళ్లలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురవాలని తెలిపారు. వెంట వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు చేయాలని ,వెంటనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సిఈవో పి.సుఖేందర్, ఇంచార్జ్ డి.పురుషోత్తం ,రైతులు పాల్గొన్నారు.

# చామలపల్లి కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షునిగా మణిపాల్‌రెడ్డి

*చండూరు రూరల్,17నవంబర్,ప్రభాతవార్త:*

చామలపల్లి కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ రాచమల్ల అధ్యక్షునిగా మణిపాల్‌రెడ్డి నియమితులయ్యారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలమేరకు చండూరు మండలం చామలపల్లి గ్రామానికి చెందిన రాచమల్ల మణిపాల్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షునిగా మండలపార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం నియమించి, ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు.ప్రధాన కార్యదర్శిగా గుండెల ప్రతాప్‌ను నియమించారు.ఈ సందర్భంగా మణిపాల్‌రెడ్డి మాట్లాడుతూ చామలపల్లి గ్రామంలోని ప్రజల ప్రతి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం,ఉడతలపెల్లి మాజి ఎంపిటిసి గంట సత్యం,బురకల ఎలక్షన్,సోము లింగస్వామి,తాస్కారిగూడెం మాజి సర్పంచ్ అబ్బరగొని లింగయ్య,కడారి లక్ష్మణ్,కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్నవారికి ఉల్లవేళలా అండగా ఉండే నాయకుడు

### పేద విద్యార్థికికి బాసటగా మంత్రి కోమటిరెడ్డి

**నార్కట్‌పల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆపదలో అన్న అని పిలిస్తే నేనున్నానంటూ కొండంత ధూర్యాన్ని కల్పించే మహానాయకుడు రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అని అన్నారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య.ఆదివారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన దండు ఆగ్రా తండ్రి భిక్షమయ్య డిగ్రీలో బిఎస్సీలో సీటు సాధించినా తన ఆర్థిక పరిస్థితి దృష్ట్యా తమ చదువును కొనసాగించలేక బాధపడుతున్న విషయాన్ని పార్టీ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, బత్తుల ఉషయ్యల ద్వారా మంత్రి దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన వెంటనే స్పందించి ఆ నిరుపేద కుటుంబానికి మొదటి విడతగా రూ.65000/- రూపాయలను పంపించారు.ఆ డబ్బును వారి



కుటుంబ సభ్యులకకు అందించగా హృదయపూర్వకంగా ఆనందభాష్పాలతో కోమటిరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఎవరికైనా ఆపన్నహస్తాన్ని అందించే కోమటిరెడ్డి ప్రజల ఆరాధ్య దైవం అని గ్రామస్థులు కొనియాడారు.

## సిపిఐఎం పార్టీ కేతేపల్లి మండల కార్యాలయ ప్రారంభ సభను జయప్రదం చేయండి

*కేతేపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త:*



కేతేపల్లి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల పురిటిగడ్డ అయినటువంటి కేతేపల్లి మండల కేంద్రంలో నిర్మించినటువంటి సిపిఐ ఎం పార్టీ కార్యాలయాన్ని పార్టీ నాయకులు సందర్శించి జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ ఈనెల 24 తేదిన భూమికోసం భుక్తికోసం పేద ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచిత పోరాటం చేసినటువంటి నకిరేకల్ మొట్టమొదటి ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి పేరు మీద కేతేపల్లిలో నిర్మించినటువంటి ఎన్ఎస్ఆర్ భవన్ ప్రారంభ సభను జయప్రదం చేయాలని మరియు కేతేపల్లి 8వ మహాసభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్నవెంకులు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్థు, సిపిఎం పార్టీ మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు, రైతు సంఘం జిల్లా నాయకులు కోట లింగయ్య, గుండగాని శ్రీను, జటంగి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభిరామునికి ఘనంగా పూజాభిషేకములు

*నార్కట్‌పల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త*



మండలంలోని మాంద్ర గ్రామ శివారులో స్వర్ణగిరిలో కొలువైఉన్న శ్రీ పట్టాబి. రామాలయంలో ఆంజనేయస్వామి దీక్షామాలా ధరుల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీశ్రీ పట్టాభిరామచంద్ర స్వామికి కనుల పండువగా అభిషేకములు,అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ ప్రధానార్చకులు ఉత్తరపల్లి మణికంఠాచార్యులు పట్టాభిరామునికి అభిషేకములు, అర్చనలు అష్టోత్తర శతనామావళి పూజ, నూతన వస్త్రాలు , మహాహారతి అనంతరం సామూహిక సత్యనారాయణ వ్రతములు నిర్వహించారు.అనంతరం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వాములకు భిక్ష, మహాప్రసాదములు వితరణ చేశారు.కార్యక్రమంలో మల్లెబోయిన రామలింగయ్య జ్యోతి, యాట వెంకన్న, ప్రజ్ఞాపురం సత్తయ్య సైదమ్మ, ముక్కాముల రజిత, గురు. వీర స్వామి, గుండె దుర్గయ్య నీలమ్మ, అర్చకులు మూసోజు నవీన్ శర్మ, కొత్తపేట నర్సింహ్మా చార్యులు, గట్టోజు విక్రమ్‌శర్మ, చొల్లేటి పవన్‌కుమార్ శర్మ, మాంద్ర, తొండల్‌వాయి గ్రామాలకు చెందిన ఆంజనేయస్వామి మాలాధరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కులగనన సర్వేను పరిశీలించిన రాష్ట్ర నాయకులు దైద రవీందర్

**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 17** ఈరోజు నకిరేకల్ పట్టణంలోని తాటికల్లు రోడ్డు లోని కులగణ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు వంటేపాక నక్షత్ యూత్ కాంగ్రెస్ నాయకులు చెనగాని రాజశేఖర్ గౌడ్ దైద సురేష్ మట్టి గిరి హేమంత్ తదితరులు పాల్గొన్నారు



## కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

*చిట్యాల, నవంబర్ 17, ప్రభాతవార్త*



కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే రైస్ మిల్లులకు తరలించాలని డి.ఎస్.ఓ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం స్థానిక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ప్రతిరోజు ధాన్యాన్ని సేకరించాలని ఆయన సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 115 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని చేసినట్లు తెలిపారు. 109 కోట్ల రూపాయల నగదును రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు ఆయన వివరించారు.

## వేణుగోపాలుని సన్నిధిలో ఘనంగా సుదర్శన హోమం

*నార్కట్‌పల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త*



మండలంలోని గోపలాయిపల్లిలో కొలువైఉన్న హరిహర క్షేత్రం శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రతి నెల రోహిణీ నక్షత్రం సందర్భంగా నిర్వహించారు సుదర్శన హక్షమం కార్యక్రమాన్ని ఆదివారం ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతులు, కార్యనిర్వహణాధికారి అంబటి నాగిరెడ్డి ల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దంపతులు వేణు మనోహర్ రెడ్డి ఉమ, దేవేందర్ గౌడ్ సుజాత, శ్రీశైలం మమత, నవీన్ పద్మ, నిపుణ్ అలేఖ, మల్లేష్ యమున, శ్యాంసుందర్ శ్రీదేవి, వెంకట్ కృష్ణ, శ్రీనివాస్ పద్మ, అమరేందర్ బిందు, కృష్ణ రజని లు పాల్గొనగా వీక్షించడానికి వివిధ ప్రాంతాలనుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.అనంతరం అందరికీ తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వేద పండితులు, అర్చకులు, అలయ సిబ్బంది పాల్గొన్నారు.




## జిల్లాలో 115మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ.. రూ.109 కోట్లు జమ..

### జిల్లా పౌరసరఫరాల అధికారి వి.వెంకటేశ్వర్లు



**చిట్యాల రూరల్, నవంబర్ 17, ప్రభాతవార్త :** జిల్లాలో వానాకాలం సీజన్ కు సంబంధించి పీఏసీఎస్, ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 115 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసి వారి ఖాతాల్లో రూ. 109 కోట్లు జమ చేసినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి వి.వెంకటేశ్వర్లు తెలిపారు. చిట్యాల మండలం వెలిమినేడు పీఏసీఎస్ పరిధిలోని పిట్టంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. కేంద్రంలో ధాన్యం తూకం వేస్తున్న విధానంను పరిశీలించారు. రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చిన వెంటనే తూకం వేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే లారీలలో లోడ్ చేయించి తమకు కేటాయించిన మిల్లులకు పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు.

## తాళ్లవెల్లంలలో కార్తీక దామోదర దీపోత్సవ పూజలు

*చిట్యాల రూరల్, నవంబర్ 17, ప్రభాతవార్త :*



కార్తీక మాసాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలోని ఆర్గానిక్ శ్రీకృష్ణమందిరంలో కార్తీక దామోదర దీపోత్సవ పూజలను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని స్వామివారికి అభిషేకం, అలంకరణ, అర్చనలు, హోమంతో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు భజనలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. దీపారాధనలో భాగంగా ఆలయ గర్భగుడిలోని శ్రీకృష్ణుడి విగ్రహం వద్ద దీపాలు వెలిగించారు. పూజా కార్యక్రమాలలో పాల్గొన్న భక్తులకు అర్చకుడు తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం కార్తీక వనభోజన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహాకుడు పామనగుళ్ల వెంకటేశ్వర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవనికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే

*నకిరేకల్ ప్రభాత వార్త నవంబర్ 17*

నకిరేకల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమారపు నర్సింహులు వివాహా వార్సికోత్సవ కార్యక్రమానికి హజరై శుభాకాంక్షలు తెలియజేసిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం






# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు తెలియజేసేందుకు గాను ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను" నిర్వహిస్తున్నాము

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



· **నల్లగొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 17** ఇందులో భాగంగా ప్రభుత్వ అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలైన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహ జ్యోతి, గృహలక్ష్మి, రైతు భరోసా, రైతు రుణమాఫీ, యువతకు ఉద్యోగ అవకాశాలు, స్కిల్ యూనివర్సిటీ, రెసిడెన్షియల్ పాఠశాలలు, డ్వాక్రా తదితర అంశాలపై జిల్లాలోని అన్ని గ్రామాలలో కళాజాత బృందాల ద్వారా తెలియజేయునట్లు పేర్కొన్నారు. ఈనెల 23 న రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ అలేఖ్య పుంజల ఆధ్వర్యంలో "జయ జయహే ప్రజాపాలన" పేరుతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియ జేసేలా నల్గొండ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున డాన్స్, డ్రామా, మ్యూజిక్ కార్యక్రమాలను, సాంస్క ృతిక ప్రదర్శనలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 4న అంతదూపుల నాగరాజు బృందం చే "ప్రజా ప్రభుత్వం పిలిచింది" పేరున జానపద డాన్స్ ,డ్రామా, వివిధ సాంస్క ృతిక కార్య క్రమాలను ప్రదర్శిస్తున్నట్లు తెలియజేశారు. అలాగే జిల్లాలోని తెలంగాణ సాంస్క ృతిక సారథి కళాకారుల ద్వారా ఈనెల 19 నుండి డిసెంబర్ 7 వరకు "ప్రజా పాలన కళాయాత్ర" పేరుతో ప్రభుత్వ అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలపై గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలిపే విధంగా వాహ నాలను ఏర్పాటుచేసి ఆ వాహనాల ద్వారా గ్రామాలు, మండల కేంద్రాలు, మున్సిపాలిటీ, జిల్లా హెడ్ క్వార్టర్ లో ప్రదర్శనలు ఇచ్చేలా ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 23 న జిల్లా కేంద్రంలో నిర్వహించే జయ జయహే ప్రజా పాలన కార్యక్రమానికి, అదేవిధంగా డిసెంబర్ 4న నిర్వహించనున్న ప్రజా ప్రభుత్వం పిలిచింది సాంస్క ృతిక కార్యక్రమాలకు రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటెడ్డి అలాగే జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున హాజరు కానున్నట్లు ఆమె తెలిపారు. నల్గొండ జిల్లాలో ప్రజా పాలన విజయోత్స వాలను విజయ వంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు

# మొదటి రోజు నిర్వహించిన గ్రూప్ 3 పరీక్షలు సజావుగా ముగిసినవి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 17** పరీక్షలు ప్రారంభమైన వెంటనే నల్గొండ జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫాన్సెస్, డాన్ బాస్కో హై స్కూల్ ,ఎన్జీ కళాశాల లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను ఆమె తనిఖీ చేసి ఆ యా కేంద్రాలలో హాజరైన అభ్యర్థులు, గైర్ హాజరైన అభ్యర్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక పరీక్ష కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను సైతం ఆమె పరిశీలించారు . మధ్యాహ్నం రెండవ పేపరు పరీక్ష ముగిసిన అనంతరం మొదటి రోజు వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ నల్గొండ, మిర్యాలగూడ పట్టణం లోని మొత్తం 88 పరీక్ష కేంద్రాలలో 28353 మంది అభ్యర్థులను కేటాయించగా, ఉదయం పరీక్షకు 15459 మంది అభ్యర్థులు హాజరయ్యారని, 12894 మంది అభ్యర్థులు గైరు హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం పరీక్షకు 28,353 మందికి గాను 15392 మంది హాజరుకాగా, 12961 మంది గైర్హాజరయ్యారని ఆమె వెల్లడించారు

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**పెద్ద అడిశర్లపల్లి 17నవంబర్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు, ఆదివారం నాడు గుడిపల్లి మండలంలోని వలుగు చెరువులో తెలంగాణ ప్రభుత్వం అందజేసిన 100 శాతం ఉచిత చేప పిల్లల పంపిణీని ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా పోయడం జరిగింది, అనంతరం స్థానిక నాయకులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు. సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ చేప పిల్లలు ఎంత ఉత్పత్తి జరిగితే అంతమేర మత్స్యకారుల కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందని, తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు.దేవరకొండ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.చేపపిల్లల పంపిణీ వల్ల భవిష్యత్‌లో మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురువాలని ఆకాంక్షించారు. అన్ని మండలాల్లో జిల్లా మత్స్య శాఖ తరఫున చేపల పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతీ చెరువులో మూడు రకాల చేప పిల్లలు ఇస్తున్నామన్నారు. దేవరకొండ నియోజకవర్గం లో అన్ని మండలాల్లో సమృద్ధిగా చెరువులు, కుంటలు పెద్దగా ఉన్నాయని చేపల పెంపకానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, మత్స్యకారులను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని ఆయన అన్నారు, చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతున్నదని అన్నారు. గత ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకోవడంలో విఫలమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడీయ నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, మాజీ ఎంపీపీ తేర సత్యనారాయణ రెడ్డి, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతం సైదులు,కాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,చంద్ర రెడ్డి,రామలింగం, శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,జగన్ మోహన్, దామోదర్ రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాలకృష్ణ,నీడీవీ మరయ్యా,యువ నాయకులు సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ ఉమ్మడి నల్గొండ జిల్లా రాక

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



· **నల్లగొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 17** రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ అధ్యక్షులు నిరంజన్ అధ్యక్షతన వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యులు ఈ నెల 18 న నల్గొండ జిల్లాకు వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. వెనుకబడిన తరగతుల సామాజిక మరియు విద్యాపరమైన స్థితిగతులను ,అలాగే ఆర్థిక ప్రయోజనాలను , వారి వృత్తులు, వృత్తులలో ఉన్న ఇబ్బందులను అధ్యయనం చేసేందుకు, అలాగే వారి ఇబ్బందులను తొలగించి వారి పరిస్థితి మెరుగుపరిచేందుకు ప్రభుత్వానికి సిఫారసు చేసే విషయమై బి సి కమిషన్ జిల్లాకు వస్తున్నట్లు ఆమె తెలిపారు. 18 న ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ ,యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలకు చెందిన బీసీ వర్గాల ప్రజలతో వ్యక్తిగతంగా, నమోదిత ,మరియు నమోదు కానీ అసోసియేషన్ ల నుండి దరఖాస్తులను, వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న మెటీరియల్ ,వెరిఫికేషన్ అఫిడవిట్ తో పాటు ,6 సెట్లు తెలుగు లేదా ఇంగ్లీషులో బీసీ కమిషన్ కు అందజేయవచ్చని ఆమె తెలిపారు.

# సిసి కెమెరాల ఏర్పాటు అభినందనీయం



**చింతపల్లి,17నవంబర్,ప్రభాతవార్త:** గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటు అభినందనీయమని చింతపల్లి ఎస్ఐ యాదయ్య అన్నారు. చింతపల్లి మండల పరిధిలోని చాకలి శేరుపల్లి గ్రామంలో గ్రామ ప్రజలందరూ కలిసి ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాలను ఆదివారం ఎస్ఐ యాదయ్య ప్రారంభించి మాట్లాడారు. సిసి కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు.అన్ని గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సిసి కెమెరాల వల్ల నేరాలు అదుపు చేయవచ్చుని, ఒక్క సిసి కెమెరా 100మంది పోలీసులతో సమానమన్నారు. పోలీసుల సూచన మేరకు స్పందించి సిసి కెమెరాలు చేసుకోవడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా గ్రామస్తులను అభినందించారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎస్ఐని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో చాకలిశేరిపల్లి తాజా మాజీ సర్పంచ్ బొల్లగొని మల్లమ్మ, జంగయ్యగౌడ్, కేశగోని వెంకటేష్‌గౌడ్, బోలగోని బుచ్చయ్యగౌడ్, పుప్పాల బాలయ్య,మాచర్ల శ్రీశైలం,ఉడతల శ్రీను,కేశగోని చిన్నరాములు, వడ్డేపల్లి శంకర్, కేశగోని నరసింహ,మామిడి అంజయ్య, మద్దెల నరసింహ,పగడాల నరసింహ,పగడాల రమేష్,ఆకుల జగతయ్య, అహ్మద్ ఖాన్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కస్తూర్బా హాస్టర్ ప్రహరీగోడను వెంటనే నిర్మించాలి

....నల్ల శ్రీకాంత్ జాంభవ్



**చింతపల్లి,17నవంబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రంలోని బాలికల హాస్టల్‌కు ప్రహరీ గోడ వెంటనే నిర్మించాలని ఎంఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ ,ఎమ్మార్పిఎస్ మండల ఉపాధ్యక్షులు నల్ల కాశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం బాలికల హాస్టల్‌ను సందర్శించి అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. సమస్యలతో విద్యార్థులు సతమతమవుతుంటే అధికారులకు పట్టింపు లేదన్నారు.అంతేకాకుండా త్రాగునీటి సమస్య ఉందని, విద్యార్థులకు గేమ్స్ ఆడుకోవడానికి సరైన పరికరాలు కూడా లేవన్నారు.ప్రతినెల కాస్మోటిక్ చార్జీలు కూడా అందడంలేదని అన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్లో పెండింగ్ బిల్లులను, విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నార్కట్‌పల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త** మండలంలోని శాలపిల గ్రామానికి చెందిన పిల్లి శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఆదివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్య అనుచరులు మాజీ సర్పంచ్ సిద్దగోని స్వామి గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు,రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి మనోధైర్యాన్ని కల్పించారు.

# నిధులు కేటాయించి బస్వాపూర్ రిజర్వాయర్ పూర్తి చేయాలి

## జిల్లా కేంద్రంలో20 న నిర్వహిస్తున్న నిరసన దీక్షలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

భువనగిరి రూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త:

బస్వాపుర్ రిజర్వాయర్ పూర్తి కొరకు 500 కోట్లు నిధులు వెంటనే విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిధుల విడుదల కోసం ఈనెల 20వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలోని "రైతు బజార్ దగ్గర " నిర్వహిస్తున్న " సాముహిక నిరసన దీక్షలో " రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఎం ఇంటింటి కార్యక్రమంలో భాగంగా భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించడానికి నిర్మాణం చేపట్టిన బస్వాపూర్ ప్రాజెక్టు చివరి దశలో ఉన్నదని ఈ ప్రభుత్వం నిర్వాసితులను ఆదుకునే విషయంలో, ప్రాజెక్టును పూర్తి చేసే విషయంలో ఉదాసీనతతో వ్యవహరిస్తుందని అన్నారు. గతంలో రిజర్వాయర్లో కొన్ని నీళ్లు నింపడంతో బస్వాపురం, ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి, రాయగిరి చెరువులు నింపడం వల్ల ఆయా గ్రామాల రైతులకు సాగుకు నీరు ఉపయోగపడిందని అన్నారు. కాని ఈ ప్రభుత్వము వచ్చిన తర్వాత బసవపురం రిజర్వాయర్ లోకి చుక్కనీరు కూడా



తేవడం లేదని ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి యాదగిరిగుట్ట మండలాలకు సంబంధించిన చెరువులు మాత్రం నింపుతున్నారని మరి ఈ ప్రాంతంలో ఎందుకు చెరువులను నింపడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ ప్రాంత చెరువులను కూడా నింపాలని కోరారు. ముంపు గ్రామాలకు నష్టపరిహారంతో పాటు, ప్రాజెక్టు పూర్తి కోసం నిధులు విడుదల చేయాలని వీటి సాధన కోసమే సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలో రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు ముంపు గ్రామాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండా అశోక్, గ్రామ కార్యదర్శి కూకుట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు

అడ్డగూడూరు, నవంబర్ 17 ప్రభాత వార్త:

మండలంలోని చౌల్లరామారం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరుగుతోందన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన రైతులు తేమ 17 శాతం ఉండేందుకు ఆరబెట్టాలని కోరారు. ఎమ్మెల్యే నేరుగా రాశుల వద్దకు వచ్చి తేమ శాతాన్ని పరిశీలించారు. తేమశాతం అనుకూలంగా లేని రైతులకు స్వయాన ఎమ్మెల్యే తన చరవాణితో మాట్లాడి ధాన్యాన్ని ఆరబెట్టి నిర్వాహకులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తేమ శాతం ఉన్న ధాన్యాన్ని ఏరోజు ధాన్యం అదే రోజు తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కేంద్రాల్లో విక్రయించిన ధాన్యం గ్రేడ్ ఏ రకానికి రూ.2320, సాధారణ రకానికి 2300, సన్న రకం ధాన్యానికి అదనంగా రూ.500 చెల్లిస్తుందన్నారు. మండలంలో అతి త్వరలో ఐటిఐ కళాశాలకు, మానాయికుంట మూసీ నదిలో చెక్ డ్యాం నిర్మాణంకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. రూ.16 కోట్ల సిఆర్ఎఫ్ నిధులతో శాలిగౌరారం



నుండి చౌల్లరామారం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. డి.రాపాకలోని 180 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు అధికారులు సానుకూలత వ్యక్తం చేశారని వివరించారు. ఆయన వెంట ఏవో పాండురంగా చారి, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏఈవో అక్షర, వివోఏ సుజాత, రైతులు చుక్క బాబు, గజ్జి లింగమల్లు, శీలం సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## కంఠ మహేశ్వర స్వామి వేడుకల్లో పాల్గొన్నా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 17 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సురమాంబ సమేత శ్రీ కంఠ మహేశ్వర స్వామి కల్యాణం, బోనాల మహోత్సవ వేడుకలల్లో ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్‌గౌడ్ నివాసానికి, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ్‌కుమార్‌గౌడ్ నివాసంలో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా




హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి బత్తుల విప్లవ్‌కుమార్-వాణి దంపతులు జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్, సందగళ్ల కిరణ్‌గౌడ్ తదితరులున్నారు.

## పంతంగి టోల్ ప్లాజా వద్ద ఆటోలో అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

చౌటుప్పల్, నవంబర్ 17 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద ఆదివారం అక్రమంగా అశోకా లీలాండ్ బడా దోస్తు వాహనంలో అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్‌హెచ్ఓ మన్మదకుమార్ తెలిపారు. టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పెట్రోల్ మోబైల్ వాహనం-1 డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ బి.సూర్య, కానిస్టేబుల్ మదుసూదన్‌రెడ్డిలు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో టిఎస్11 యుడి 1491లో ఆవులు 13, ఎద్దులు 4 మొత్తం 17ను కనుగొన్నారు. కోదాడ అంగడిలో తక్కువ ధరలకు కొనుగోలు చేసి అధిక రేట్లకు హైద్రాబాద్‌లో విక్రయించేందుకు తరలిస్తున్నట్లు ఆటో డ్రైవర్ మహ్మద్ ఆజాం తెలిపారని, పట్టుబడిన పశువులను గోశాలకు తరలించగా, ఆటోను పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. హెడ్ కానిస్టేబుల్ సూర్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.



# భువనగిరి వార్త



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బీబీనగర్ నవంబర్ 17 ప్రభాతవార్త:ప్రతి



ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి.. తాను చదువుకునే రోజులు చేసే అల్లరి.. స్నేహితుల కోసం చేసే ఫైటింగ్ లు.. వారితో కలిసి ఆడిన ఆటలు.. చిన్న చిన్న గ్యాంగులు... అవన్నీ ఓ మధురమైన క్షణాలు... మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 17 ఏళ్ల తర్వాత కలుసుకొని ఆనందంగా గడిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు 2007 2008 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అప్పట్లో తమకు విద్యాబోధన నేర్పించిన ఉపాధ్యాయులను ఆహ్వానిస్తూ గురువులపై పూల వర్షం కురిపిస్తూ వారికి స్వాగతం పలికారు. . వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంతోషాలను గుర్తు చేసుకుంటూ సందడి చేశారు. చదువు చెప్పిన గురువు లను శాలువలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమలాంటి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## ఘనంగా హజరత్ బుర్హానొద్దీన్ ఔలియా దర్గా గంధం ఊరేగింపుముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

భువనగిరి రూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త :



భువనగిరి పట్టణంలోని హజరత్ బుర్హానొద్దీన్ ఔలియా రహమతుల్లా అలై దర్గా గంధం,ఊరేగింపు గంజ్ మైమన్,మస్జిద్ నుండి భక్తిశ్రద్ధ లతో, ప్రారంభమై,కల్మ నాతే షరీఫ్ పఠిస్తు, అంబేద్కర్ చౌరస్తా ద్వారా కిసాన్ నగర్,దర్గా వరకు చేరుకొని దర్గా పై పూలచాదర్ సమర్పించి,ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గంధం ఊరేగింపులో దర్గా ముతవల్లి,ఖాజా బషీరోద్దీన్, కౌన్సిలర్ ఖాజా అజీమోద్దీన్ నాయబ్ ముత వల్లి,ఖాజా ఖుత్బొద్దీన్,పప్పు వక్ఫ్ ప్రొటెక్షన్,కమెటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఉపాధ్యక్షులు ఇస్తియాక్ అహ్మద్,మైనారిటీ నాయకులు అమీన్ మెమన్ ఇబ్రహీం బియాబాని తదితరులు పాల్గొన్నారు

# కార్మికులకు అండగా ఉండాలి ఐఎన్‌టియుసి

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 17 ప్రభాతవార్త

కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐఎన్‌టియుసి ప్రతినిధులు పాటుపడాలని ఐఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతు ప్రజ్ఞా నాయక్ అన్నారు. సర్వేల్, కడపగండితండాల్లో ఐఎన్‌టియుసి గ్రామశాఖల నూతన కమిటీలను ఆదివారం ఆయన ప్రకటించారు. సర్వేల్ అధ్యక్షునిగా కొలను మల్లేశం, కడపగండితండ అధ్యక్షునిగా కరంటోతు దంజ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులు డౌల గణేష్, పుట్టపాక అధ్యక్షులు నడికుడి లింగయ్య, మండల కార్యదర్శి గోపరాజు మల్లేశం, సుక్క నర్సింహా, బాబా, అంజయ్య, రామకోటి, వాంకుడోతు నాను, రమావత్ భాస్కర్, బిచ్య, కరంటోతు నాను, సక్రి, ఉదావత్ లచ్మీ తదితరులున్నారు.

## పేదలకు వరం..సిఎంఆర్ఎఫ్ పథకం

*మిర్యాలగూడ, నవంబర్ 17 ప్రభాతవార్త*

పేదలకు కార్పొరేట్ వైద్యశాల అందించడంలో ఉపయోగపడుతున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకువరంలాంటిదని ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలో ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలోపలు మండలాలకు చెందిన 12మంది లబ్ధిదారులకు రూ.3.25లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వమే ఉచిత వైద్య సౌకర్యాలు కల్పిస్తే ఇలాంటి పథకాలుఅవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దామరచర్ల మాజీ జడ్‌పిటిసిలలితహాతీరామ్‌నాయక్, మాజీ ఎంపిటిసి వీరానాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వజ్రం, భీమ్లానాయక్ తదితరులున్నారు



## వికలాంగుల పెన్షన్‌లు 6వేలకు పెంచాలి

### విహెచ్‌పిఎస్

*మిర్యాలగూడ, నవంబర్ 17 ప్రభాతవార్త*

ఎన్నికల సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్లను రూ.6వేలకు పెంచాలనివిహెచ్‌పిఎస్ జాతీయ కోర్ కమిటి కో-చైర్మన్ అందె రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం విహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వెంకన్నయాదవ్ అధ్యక్షతన మిర్యాలగూడలో జరిగిన నియోజకవర్గ సమావేశంలో అయన మాట్లాడారు. పెన్షన్ల పెంపు కోరుతూ నేటి నుండి 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా చేయూత పెన్షన్‌దారుల మహాధర్నాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలోనిర్వహిస్తామని, అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఈనెల 26న ఛలో హైద్రాబాద్‌లో ధర్నా నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్‌ఖాన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు చైతన్యరెడ్డి, తాళ్లపల్లి సురేష్, పుట్టా నగేష్,సోమయ్య, శ్రీనివాస్, ఖలీల్, గంగాభవాని, ఎండి సద్దాం తదితరులు పాల్గొన్నారు.



## టీచక్ ఎక్సలెన్సీ రాష్ట్ర స్థాయి అవార్డుకు కొర్ర చందు నాయక్ ఎంపిక

*కొండమల్లేపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండలం దేవరకొండ నియోజకవర్గం వ్యాయామ ఉపాధ్యాయుడు నేడు స్మైలైఫ్ ఫౌండేషన్ శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఎక్సలెన్సీ అవార్డుకు నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి నంద సాయి సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న నటువంటి కొర్ర చందునాయక్ ఎంపికవడం పట్ల అభినందించారు. ఈ అవార్డును నేడు భాస్కర ఆడిటోరియం బిర్లా ప్లానిటోరియం లకిడాకాపూల్ హైదరాబాద్‌లో ముఖ్యఅతిథి ఉమేష్ కుమార్ వైస్ చాన్సలర్ శాతవాహన యూనివర్సిటీ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు అని ఆ పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్ రావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.




### టీడీపీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన టీడీపీ నాయకులు, పీఏసీఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్

*మాడుగులపల్లి, నవంబర్ 17 ప్రభాత వార్త :*

మండల పరిధిలోని ఇసుక బావిగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పార్టీ నూతన రెన్యువల్ సభ్యత్వాలు పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ మాజీ పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జానిమియాలు కలిసి ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ.. పార్టీ సభ్యత నమోదు చురుకుగా సాగుతుందని తెలిపారు. రేపు రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం వస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణ ప్రాంతంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రతి సామాన్య మానవునికి అందుబాటులో ఉండే విధంగా మాండలిక వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత ఎన్టీ రామారావుకే దక్కిందని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం వలన కార్యకర్తకు ఐదు లక్షల ప్రమాద బీమా పథకం వర్తిస్తుందని, కార్యకర్త మరణించినట్లయితే పదివేల రూపాయల మట్టి ఖర్చులకు గాను అందజేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు షేక్ రసూల్ మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కట్ట అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి కోసం నెలల తరబడి ఎదురుచూస్తున్న కాలనీవాసులు

### అధికారులకు విన్నవించినా ఫలితం లేదంటున్న స్థానికులు

### నీటిని కొనుగోలు చేసి దాహార్తిని తీర్చుకుంటున్న వైనం

*రామన్నపేట, నవంబరు17 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని పద్మశాలి కాలనీలో గత ఏడెనిమిది నెలల నుండి మంచినీటి సరఫరా లేకపోవడంతో ఇక్కడి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు. ఇక్కడ ఉన్న సుమారు 60 ఇండ్లకు చుక్క మంచినీరు రాక నెలలు గడుస్తుండటంతో వాటర్‌ప్లాంట్‌లను ఆశ్రయిస్తూ మంచినీటిని కొనుగోలు చేసి తమ దాహార్తిని తీర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ ప్రాంతానికి నూతన పైపులైన్‌ను ఏర్పాటు చేసినా నేటికి వాటి ద్వారా ఒక చుక్క మంచినీరు సరఫరా కాకపోవడంతో పద్మశాలి కాలనీవాసులు పడరానిపాట్లు పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు.పెండెం మార్కెండేయులు; మా కాలనీలోకి పైపులైను ద్వారా మంచినీరు 8 నెలల నుండి సరఫరా నిలిచిపోయింది. నెలల తరబడి నీటి సమస్య తీవ్రంగా ఉండటంతో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మా దాహార్తిని తీర్చుకుంటున్నాము. ఇప్పటికైనా స్థానిక అధికారులు, ఉన్నతాధికారులు స్పందించి పద్మశాలి కాలనీ వాసులకు పైపులైను ద్వారా మంచినీటిని అందించాలి .వంంచంద్రశేఖర్, (చేనేత నాయకులు) ; పద్మశాలి కాలనీకి మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ పట్టణ గ్రామపంచాయితీ కార్యదర్శికి వినతి అందించడమే కాకుండా ఆ ర్.డబ్ల్యు.ఎస్ (ఏ.ఇ)కి, అదేవిధంగా సంబంధిత శాఖ డీ.ఇకి పలుమార్లు వినతి పత్రాలను, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించినట్లు, ఇటీవల నూతన పైపులైను వేసినా నీటి సరఫరా మాత్రం ఇంతవరకు జరగలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీటి ఎద్దడిని నివారించి రాబోవు వేసవి కాలంలో ఏలాంటి మంచినీటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి.





## మిర్యాలగూడ వార్త

## తుది దశకు సమగ్ర కుటుంబ సర్వే

*.త్రిపురారం. ప్రభాతవార్త:*



సామాజిక న్యాయమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి,రాజకీయ, కుల గణన సమగ్ర కుటుంబ సర్వే మండలంలోని అన్ని గ్రామాల్లో ముమ్మరంగా జరుగుతున్నట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామపంచాయతీలలో గుర్తించిన 114 ఈబీలలో ఈనెల 6 నుండి చేపట్టిన సర్వే మొదటి మూడు రోజులు కుటుంబాలకు గుర్తింపు స్టిక్కరింగ్ పనులు చేపట్టగా 9 నుండి ఇంటింటి సర్వేలో భాగంగా సుమారు 13,294 కుటుంబాలకు గాను 11,788 కుటుంబాలను ఎన్యుమరేటర్లు సర్వే చేసినట్లు ఆమె తెలిపారు. మిగిలిన కుటుంబాల సర్వే నిర్ణీత కాలంలో పూర్తిచేసేలా చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. అందరి సహకారంతో పారదర్శక సర్వే కొరకు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నట్లు ఆమె తెలిపారు

## ద్విచక్ర వాహనం చోరీ

*కొండమల్లేపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త:*

పట్టపగలు ద్విచక్ర వాహనం చోరికి గురైన ఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామానికి చెందిన పోలే అంజయ్య అనే రైతు మేకలను కొనుగోలు చేసేందుకు ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పశువుల సంతకు వచ్చాడు. టీఎస్05ఎఫ్‌జీ 0013 నెంబర్ గల స్ప్లెండర్ ప్లస్ ద్విచక్ర వాహనం సంతలో పార్క్ చేసి మేకలను కొనుగోలు చేసిన అనంతరం తిరిగి రాగా ద్విచక్ర వాహనం కనిపించలేదని తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

## వరద కాలువ ద్వారా చెరువులను నింపుతాం

*మాడుగులపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:*



మాడుగులపల్లి మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో వరద కాలువ నీటితో చెరువులను నింపేందుకు ప్రత్యేక ప్రణాళికతో 5 మోటార్ల 63 వోల్టేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ అధికారుల సహాయంతో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గడ్డం పురుషోత్తంరెడ్డి (జీపిఆర్) ఆధ్వర్యంలో చెరువును నింపే ఈ కార్యక్రమం ద్వారా చెరువులు నిండి గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి రైతులకు సాగు నీటి కొరత కొంత మేరకు తీరుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో తోపుచర్ల గ్రామ అధ్యక్షులు గౌని నిరంజన్, కాంగ్రెస్ యువజన నాయకులు గడ్డం పురుషోత్తంరెడ్డి, మాజీ సర్పంచ్ మంగ యాదయ్య, బైరెడ్డి సైదిరెడ్డి, మల్లారెడ్డి, బొద్దు లింగయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయతానురాగాల వెల్లువ...ఆర్యవైశ్య కార్తీక వనసమారాధన

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఆర్యవైశ్య కార్తీక వనసమారాధన ఆత్మీయతానురాగాలకు ప్రతీకగా నిలుస్తుందని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం రొంపేడు సమీపంలోని మామిడితోటలో ఆర్యవైశ్యుల కార్తీకమాస వనసమారాధన వనభోజనాలను ఎంతో అట్టహాసంగా నిర్వహించగ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఛైర్మెన్





దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు హాజరై మాట్లాడారు. ఆర్యవైశ్యులు ఐక్యతకు మారుపేరుగా నిలుస్తూ వస్తున్నారని అన్నారు. కార్తీక వనభోజనాల ఏర్పాటుతో కుటుంబ సభ్యులు, బంధువులు అందరు కలుసుకుని సరదాగా గడిపేందుకు వేదికగా మారిందని అన్నారు. చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో అందరూ కష్టసుఖాలను పంచుకుంటూ రోజంతా గడుపుతారని పండగలు సైతం ఇంతటి ఆనందాన్ని ఇవ్వవని అన్నారు. ఆర్యవైశ్య మహాసభ, వాసవిక్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఆర్యవైశ్య కుటుంబాలకే కాకుండా ఇతర కులబాంధవులకు సైతం ఆపద అంటే ముందుంటూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఆర్యవైశ్యులు ఐక్యతగా నిదర్శనమన్నారు. కార్తీక వనసహారాధన కార్యక్రమంలో బాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మిమిక్రీ, చిన్నారుల నృత్యాలు, మహిళలు, పెద్దలు, చిన్నారులకు ఆటల పోటీలను నిర్వహించి అనంతరం బహుమతులను సైతం అందజేశారు. . ముఖ్య అతిథిగా హాజరైన ఛైర్మెన్‌ను ఆర్యవైశ్యులు శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. ఆర్యవైశ్య మహాసభ ఇల్లెందు పట్టణ, మండల అధ్యక్షులు ఆర్వపల్లి రాధాకృష్ణ, ప్రొద్దుటూరి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్యమహాసభ అధ్యక్షుడు ధార రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేశ్(సంతూర్), జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, కందె రమేష్, నరేంద్రుల



అనుబాబు, మధుబాబు, పుల్లూరి సతీశ్, సైఫా రాజశేఖర్, గౌరిశెట్టి పురుషోత్తం, మేడా రాకేశ్, పెండ్యాల విజయ్ భాస్కర్, ఐత శ్రీనివాస్, రామిడి శంకర్, గందె సురేశ్, గోరంట్ల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలలో హక్కులకై పోరాడిన నేత కోటన్న

**గుండాల, ప్రభాతవార్త:** సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నేత ఆదివాసీల ముద్దుబిడ్డ కామ్రెడ్ కోటన్న ఆజన్మాంతం ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన గొప్ప నేత అని ఏఐటీఎఫ్ జాతీయ కన్వీనర్, గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, జిల్లా నాయకులు కోరం సీతారాములు, మండల కార్యదర్శి ఆరెం నరేశ్, తుడుందెబ్బ జిల్లా నాయకులు శ్రీనివాసులు అన్నారు. ఆదివారం కోటన్న సంతాప సభను దేవళ్లగూడెంలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించి విప్లవ జోహార్లను అర్పిస్తూ కోటన్న ఆశయసాధనకై అందరూ కృషి చేయాలని కోరారు. ప్రాథమిక విద్యను అభ్యసించిన కోటన్న దోపిడి వ్యవస్థను రూపుమాపేందుకు ఆదివాసీల హక్కులకై, దోపిడి సమాజం మార్పుకోసం, దోచుకోబడుతున్న ఆదివాసీల ఖనిజ సంపదను కాపాడేందుకు చిన్న వయస్సులోనే ప్రజాపంథా మార్గాన్ని ఎంచుకుని ఉద్యమాల్లో పాల్గొన్నాడని అన్నారు.



న్యూడెమోక్రసీ దళసభ్యుడిగా చేరి అంచెలంచెలుగా దళకమాండర్ వరకు ఎదిగి ఎన్నో పోరాటాలను చేపట్టి ఆదివాసీల సమస్యలపై పోరాటాలు చేస్తూ అనేక సమస్యలను పరిష్కరించాడని అన్నారు. కామ్రెడ్ బాటన్న, లింగన్న వారసుడిగా ప్రజల్లో ఉంటూ ప్రజా ఉద్యమాలకు ఊపిరిపోసాడని అన్నారు. అడవి సంరక్షణ పేరుతో కేంద్ర,రాష్ట్రాలు తీసుకొన్నున్న కొత్తచట్టాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించాడని తెలిపారు. విద్య, వైద్యం, రహదారుల కోసం ప్రజల్ని చైతన్యవంతం చేసి పోరాటాలను నిర్వహించారని గుర్తు చేశారు. దళం నుంచి బయటకు వచ్చినప్పటికీ ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించేందుకు తనవంతు కృషి చేశాడని అన్నారు. అనారోగ్యంతో కోటన్న మరణాన్ని నమ్మలేకపోతున్నామని ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెండగంట్ల పెంటన్న, పాయం ఎల్లన్న, బానోత్ లాలు, మోకాళ్ల ప్రసాద్, ఇష్టూ జిల్లా నాయకులు యాసరవు వెంకన్న, ఏఐటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఈసం కృష్ణ, పూనెం పొట్టయ్య, వీరన్న, బుచ్చయ్య, ఈసం సుధాకర్, పూణే మల్లేష్, దుగ్గి శేఖర్, తదితరులు పాల్గొన్నారు. ముందుగా కోటన్న చిత్రపటానికి ఎన్డీ జిల్లా సహాయకార్యదర్శి గొని నాగేశ్వర్‌రావు, పూనెం రంగన్న పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఏరియా వైద్యశాల సమస్యలను పరిష్కరించండి

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** సింగరేణి ఏరియా వైద్యశాలలో మెరుగైన వైద్యసేవలను అందించేందుకు వసతులను కల్పించాలని ఏఐటీయూసీ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధానకార్యదర్శి కె.సారయ్య అన్నారు. ఆదివారం ఇల్లెందు ఏరియా వైద్యశాల సందర్శనకు వచ్చిన సీఎంవో పి.సుజాతను ఏఐటీయూసీ బృందం కలిసి సమస్యలను వివరించారు. వైద్యశాలలో పీఎంఈకి వచ్చే ఉద్యోగులకు సంబందించిన ఈసీజీ సరిగా రావడం లేదంటూ కొత్తగూడెంకు రిఫర్‌చేసే విధానాన్ని మానుకోవాలని కార్మికులను ఇబ్బందులకు గురిచేయవద్దని అన్నారు. మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్‌కు రిఫర్ చేస్తున్న రోగులకు సంబందించి చికిత్స అనంతరం అక్కడ రిఫర్ చేసే మందులు ఏరియా వైద్యశాలలో లభించడం లేదని ఫలితంగా హైదరాబాద్‌కు వెళ్లాల్సి వస్తుందన్నారు. అంతే కాకుండా చాలా



మందులు అందుబాటులో లేవని మందులన్నింటిని అందుబాటులో ఉంచాలని అన్నారు. వైద్యశాలలో నర్సులు, వార్డ్‌బాయ్‌ల కొరత ఉందని వెంటనే భర్తీ చేయాలన్నారు. వైద్యశాలలో స్పెషలిస్ట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలపై స్పందించిన సీఎంవో వెంటనే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి ఉపాధ్యక్షుడు రాజారాం, జేకే ఓసీ ఫిట్ కార్యదర్శి సంజీవచారి, బొల్లెద్దుల శ్రీనివాస్, తురాయి సతీష్‌కుమార్, ఆర్ పైడిరాజు, ప్రతాప్‌కుమార్ పాల్గొన్నారు.

# ఏరియా వైద్యశాలను సందర్శించిన సీఎంవో

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**



సింగరేణి ఇల్లెందు ఏరియా వైద్యశాలను సింగరేణి సంస్థ చీఫ్ మెడికల్ అధికారిని పి.సుజాత ఆదివారం సందర్శించారు. ముందుగా ఏరియా జీఎం ఆజ్ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సీఎంవో అనంతరం వైద్యశాలలోని రికార్డులను, రోగుల గదులను, అత్యవసర విభాగాన్ని, మందుల వివరాలను, ఆక్సీజన్ మిషన్‌ల పనితీరును స్వయంగా పరిశీలించారు. అంతే కాకుండా రోజువారీ పేషెంట్స్ వివరాలను, రక్త, మూత్ర పరీక్షల వివరాలను, ఎక్స్ రేగదిని ఆమె తనిఖీ చేశారు. అంతే కాకుండా వైద్యశాలలో వైద్యం చేయించుకుంటున్న రోగులతో స్వయంగా మాట్లాడుతూ అందుతున్న వైద్యం, సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యశాలకు వైద్యం నిమిత్తం వచ్చే వారితో సత్ప్రవర్తనతో మెలగాలని ఆప్యాయంగా పలకరిస్తే సగం జబ్బు తగ్గుతుందని అన్నారు. అందించే వైద్యంలో ఎటువంటి లోటుపాట్లు ఉన్నా చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యశాలను, వైద్యశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సుపరెంటెండెంట్ నరసింహారావు, సిబ్బంది అరుణ, గ్రేస్, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆధునికీకరించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** సింగరేణిలోనే మొట్టమొదటిగా నిర్మించిన ఇల్లెందు 24 ఏరియాలోని కమ్యూనిటీ హాల్‌ను ఏరియా జీఎం జాన్ ఆనంద్ ప్రత్యేక



చొరవచూపి ఏసీ కమ్యూనిటీ హాల్‌గా ఆధునికీకరించి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలోనే మొదటిగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను సందర్శించిన సమయంలో సదుపాయాలు, సౌకర్యాలేమి కనిపించిందని ఆ క్షణంలోనే దీనిని అందరూ అందరికీ ఇష్టమయ్యే విధంగా రూపకల్పన చేయాలనే ఉద్దేశ్యంతో ఏసీ కమ్యూనిటీ హాల్‌గా చేయాలని నిర్ణయించి యూనియన్‌లతో సంప్రదించి వెంటనే పనులను ప్రారంభించామని అన్నారు. ఈ కమ్యూనిటీ హాల్‌లో ప్రత్యేకంగా వరుడు, వధువులకు గదులను నిర్మించామన్నారు. వాహనాల పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కమ్యూనిటీ హాల్‌ను శుభకార్యాలకు మంచి వేదికగా సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం జీఎంను ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లెల సుబ్బారావు, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్, డీజీఎం పర్సనల్ జీవి మోహన్‌రావు, డీజీఎం(సివిల్) రవికుమార్, అధికారులు మధుబాబు, దిలీప్ కుమార్, సాయిస్వరూప్, గుర్తింపు సంఘం కేంద్రకమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, ప్రాతినిధ్యసంఘం ఏరియా ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్ పాల్గొన్నారు.

## బిరుకూరి ప్రదీప్ ను అభినందించిన ప్రధాని నరేంద్ర మోది

ఆలేరు నవంబర్ 17 ప్రభాతవార్త

కిలిమంజారో శిఖరాన్ని అధిరోహించిన, ఆలేరు పట్టణానికి చెందిన బిరుకూరి ప్రదీప్ , మూడు దేశాల పర్యటనలో భాగంగా నైజీరియా రాజధాని, అంబుజా చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోది ని , ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. భారత కమ్యూనిటీ ప్రజలతో కలిసి త్రివర్ణ పతాకలు చేత భూని డప్పు వాయిద్యాలతో, బాలికా సాంస్కృతిక నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రదీప్ ని అభినందించారు.



కిలి మంజారో ఫోటో పై ప్రధాని ఆటోగ్రాఫ్ చేశారు. వృత్తిరీత్యా ప్రదీప్ నైజీరియాలో పనిచేస్తున్నాడు




## కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడుగా

సైదాపురం సురేష్

ఆలేరు నవంబర్ 17 ప్రభాతవార్త ఆలేరు మండలం శర్బనపురం గ్రామానికి చెందిన సైదపురం సురేష్ ను కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షునిగా నియమిస్తూ, , ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నియామక పత్రాన్ని ఎమ్మెల్యే నివాసం లో అందజేశారు. ఈ సందర్భంగా సైదాపురం సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని, తనపై నమ్మకంతో సేవాదళ్ మండలాధ్య క్షుడుగా నియమించిన ప్రభ సత్య విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, సుబ్బూరి శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, జాయింట్ సెక్రెటరీ సుబ్బూరి శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ నాయకులు జల్లారు రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## అధిక బిల్లుల చెల్లింపు పై ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లకు షోకాజు నోటీసులు

రాజాపేట, నవంబర్ 17 ప్రభాతవార్త

రాజపేట మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ అధిక బిల్లుల చెల్లింపులో సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లకు షోకాజు నోటీసులు జారీ చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. సరైన పత్రాలు సమర్పించకపోతే రికవరీ చేయాలని చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. అదేవిధంగా మస్టర్లో కూలీలకు డబ్బుల చెల్లింపు విషయంలో 24, 161 రూపాయలు తేడా వచ్చినట్లు తెలిపారు. వాటిని కూడా రికవరీ చేయాలన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రాజాపేట మండలంలో గత సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ నుండి ఈ సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు జరిగిన పనుల పై అన్ని గ్రామాలలో సామాజిక తనిఖీ నిర్వహించి, తుది నివేదిక 16 తేదీ రోజున ప్రజా వేదిక నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఇందులో 23 గ్రామాల్లో 3 కోట్ల 24 లక్షల రూపాయలకు పనులు చేయటం జరిగిందన్నారు . ఇట్టి కార్యక్రమానికి జడ్పీసీఈఓ శోభారాణి , అడిషనల్ డి. ఆర్. డి. ఓ సురేష్ , ఏపివో మండడి ఉపేందర్ రెడ్డి, అంబుడ్స్ మెన్ వీరమళ్ళు, ఎస్. టి. ఎం.దత్తు , ఎస్. ఆర్. పి రమేష్ , ఎంపిడిఒ నాగవేని గ, ఎంపీవో ఆవుల కిషన్, ఉపాధి సిబ్బంది హాజరయ్యారు .

## ముదిరాజు సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా బత్యం బాలరాజు

రాజపేట, నవంబర్ 17 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా రఘునాథపురం మాజీ ఉపసర్పంచ్ బత్యం బాలరాజు నియమి తులైనట్లు రాజాపేట మండల ముది రాజ్ సంఘం అధ్యక్షునిగా పులి చంద్రమోళి తెలిపారు. ఆదివారం ఆయన వివరాలు చెబుతూ జిల్లా ఉపాధ్యక్షుడిగా, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్న జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలువుల హరినాథ్ కు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో జిల్లాలోని ముదిరాజ్ సోదరుల అభ్యున్నతికి పాటుపడతామని అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఎన్నికకు సహకరించిన పెద్దలందరికీ కుల బంధువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్ర చేనేత సంఘం ఉపాధ్యక్షులుగా కటకం వెంకటేష్

రాజాపేట, నవంబర్ 17 ప్రభాతవార్త



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కటకం వెంకటేష్ తెలంగాణ రాష్ట్ర చేనేత విభాగం ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఆదివారం గజ్వేల్ లో నిర్వహించిన మొదటి సమావేశంలో నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ చేనేత పరిశ్రమ అభివృద్ధికి ధనవంతు కృషి చేస్తానని, హక్కుల కోసం పాటుపడతానని తన ఎంపికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

## బెస్ట్ టీచర్ ఇన్స్పిరేషన్ అవార్డు అందుకున్న పెంటపర్తి

రాజాపేట, నవంబర్ 17 ప్రభాతవార్త




రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన రఘునాథపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటపర్తి మాధవరెడ్డి బెస్ట్ టీచర్ ఇన్స్పిరేషన్ అవార్డు ఆదివారం అందుకున్నారు. శారద ఎడ్యుకేషన్ సొసైటీ వారు హైదరాబాదులోని భాస్కర ఆడిటోరియంలో ఈ అవార్డును ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ చేతుల మీదుగా అందజేసి సత్కరించి అభినందించారు.

## ఆర్థిక సాయం చేసిన బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత రాజాపేట,

నవంబర్ 17 ప్రభాతవార్త



రాజాపేట మండలం రఘునాథపురం చెందిన శగ మమత వివాహానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా పలువురు కృతజ్ఞతలు చెప్పారు.

## టియుటిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా జిల్లా వాసి...ఏకగ్రీవంగా ఎన్నికైన ఊటుకూరి జానకి రాములు.

....సూర్యాపేటనవంబర్ 17 ప్రభాతవార్త :

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా సూర్యాపేట ఊటుకూరి జానకి రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇటీవలే అదిలాబాద్ జిల్లాలో జరిగిన సంఘ మహాసభలలో ఈ ఎన్నిక జరిగినట్లు జానకి రాములు ఆదివారం స్థానికంగా తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక ఉపాధ్యాయ సంఘాలు ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చూపడం లోనూ,ఉద్యమాలు చేపట్టడంలోనూ టియుటిఎఫ్ సంఘం ముందుంటుందని వెల్లడించారు.తనపై ఉన్న నమ్మకంతో నాకు ఇంతటి బాధ్యతను అప్పగించినందుకు తన బాధ్యత మరింత పెరిగిందని,అంతే రీతిలో సంఘ అభివృద్ధితో పాటు ఉపాధ్యాయుల సమస్యలపై పరిష్కారం చూపేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జానకి రాములుకు పలువురు సంఘ నాయకులు ఉపాధ్యాయులు, బంధు మిత్రులు శుభాకాంక్షలు చెప్పారు.కాగా జానకి రాములు ప్రస్తుతం సూర్యాపేట జిల్లాలోని మఠంపల్లి మండలం వరదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్(ఇంగ్లీష్) ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు.



## కళాకారుడు కొట్టే శ్రీధర్ కు ఘన నివాళులు

..ఆలేరు నవంబర్ 17 ప్రభాతవార్త



ఆలేరు మండల కేంద్రం తూర్పు గూడెం గ్రామానికి చెందిన కళాకారుడు కొట్టే శ్రీధర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా జన చైతన్య కళామండలి రాష్ట్ర కన్వీనర్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిలిగే శ్రీనివాస్ , బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి ఆదివారం తూర్పు గూడెం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మలరామారం మండలంలో గత సంవత్సరం ఎన్నికల ప్రచారంలో భాగంగా జన చైతన్య కలమండలి ఆధ్వర్యంలో ప్రదర్శన చేస్తునంగా ప్రోగ్రాంలోనే కుప్పకూలిపోయిన కొట్టే శ్రీధర్ బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కూడా డప్పు కళాకారునిగా శ్రీధర్ ఎన్నో కార్యక్రమాలు చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అమరేందర్ కళాకారులు నిఖిల్ మధు నాగార్జున,కుమార్, కర్ణాకర్ రాము పాల్గొన్నారు.

## ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ గా ఉప్పు సాయికిరణ్ నియామకం

తుర్కపల్లి ,నవంబర్ 16 ప్రభాతవార్త



నల్లగొండ విభాగ్ ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ గా తుర్కపల్లి మండలానికి చెందిన ఉప్పు సాయికిరణ్ నియమించారు. జిల్లా ప్రముఖ నాగేష్ నియామక పత్రాన్ని అందజేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు నల్గొండ విభాగ్ అభ్యాస వర్గ సమావేశాన్ని ఈనెల 15,16వ తేదీల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సంబంధించిన కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పు సాయికిరణ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను నల్లగొండ విభాగం ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ గా ఎన్నిక చేసిన విద్యార్థి పరిషత్ పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు

# లగచర్ల ఘటనలో గిరిజనులను అరెస్ట్ అమానుషం

నేరేడుచర్ల, నవంబర్ 17 (ప్రభాతవార్త

కొడంగల నియోజకవర్గం లగచర్లలో జరిగిన ఘటనలో గిరిజన రైతులను అరెస్ట్ చేయడం అమానుషమని తక్షణమేవారిని విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడ్య శ్రీనునాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.40లక్షల వ్యవసాయ భూమికి రూ.4 లక్షలకు ఇస్తామని చెప్పడంతో తిరగబడ్డారని అన్నారు. దాడి చేశారనే నెపంతో గిరిజన రైతులను అరెస్ట్ చేసి దారుణంగా కొట్టి జైలుకు పంపారని మండిపడ్డారు. 11 నెలల కాంగ్రెస్ పాలనలో సంక్షేమం, అభివృద్ధి మాయమైందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. సమావేశంలో



నాయకులు బానోత్ సాయి, బచ్చలకూరి నాగశేఖర్, నాగులవంచ వాసు, కొత్తనాగయ్య తదితరులు పాల్గొన్నారు

# 29 న సిపిఎం జిల్లా తృతీయ మహాసభ ను జయప్రదం చేయండి

హుజూర్ నగర్ టౌన్, (ప్రభాతవార్త,నవంబర్ 17

ఈనెల 29న జిల్లా కేంద్రం సూర్యాపేటలో జరిగే సీపీఎం మహాసభ కు హాజరు కావాలని కోరుతూ ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణం లోని 1, 3 శాఖలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను లు మాట్లాడుతూ... ఉద్యమాలకు చిరునామా సూర్యాపేట పట్టణంలో నవంబర్ 29న జరుగు బహిరంగ సభ నవంబర్ 30 డిసెంబర్ 1 తేదీల్లో ప్రతినిధుల మహాసభలు జయప్రదం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలైన మహిళలకు ఫ్రీ బస్సు ఉచిత విద్యుత్ మినహా రైతు భరోసా రైతు రుణమాఫీ మరియు పెన్షన్ పెంపు ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు అమలు చేయడంలో చిత్తశుద్ధి లేకుండా పోయిందన్నారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ మహాసభ సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు



సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దుగ్గి వేణు, ఇందిరాల శ్రీను, దుగ్గి అన్నపూర్ణ, ఇందిరాల సైదులు, రాము, రేణుక, కల్పన, నాగమణి, వడ్లానపు వెంకటయ్య, శ్రీను, సావిత్రి, ఇందిరాల ప్రేమ్ , చిలకరాజు కోటయ్య, రేపాకుల కార్తీక్, తురకవీరయ్య శీలంవెంకన్న, ఇంటితిరపయ్య అక్కమ్మ సావిత్రి మిన్నమ్మ .సుభద్ర, తురక మట్టమ్మ,ప్రియాంక,వెంకటమ్మ పాల్గొన్నారు

# రాష్ట్ర అభివృద్ధిని ప్రతిపక్షాలు అడ్డుకుండటం సమంజసంకాదు

## సిరిగిరెడ్డి మల్లారెడ్డి

రామన్నపేట, నవంబరు17 (ప్రభాతవార్త

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతిపక్ష పార్టీలు అడ్డుకోవడం సమంజసం కాదని రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి హితవు పలికారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మూసీ నదిని ప్రక్షాళన చేసి స్వచ్ఛమైన మంచినీటి నదిగా మార్చడానికి కేంద్రం రాష్ట్రానికి కావలసిన నిధులు ఇవ్వకపోగా అభివృద్ధిని అడ్డుకోవడం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి తగదని మల్లారెడ్డి సూచించారు. హైదరాబాద్ నడుమ ప్రవహిస్తున్న మూసీనది మురికికూపంగా మారి అస్తవ్యస్తంగా తయారైందని, మూసీ నదిని కాపాడుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ ప్రక్షాళణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నారని స్పష్టంచేశారు. ఈ క్రమంలో మూసీ చుట్టుపక్కల ఉన్న ఇండ్లను తొలగిస్తూ వారికి ప్రభుత్వం ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్‌రూం ఇండ్లను కట్టిస్తున్నప్పటికీ బి.జె.పి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు బిఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడం సిగ్గుమాలిన చర్యగా ప్రజలు భావిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వీలైతే భూ నిర్వాసితులకు కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించాలని, అది కాకుండా బస్తీ నిద్ర పేరుతో రాజకీయ నాటకాలు ఆడొద్దని ఈ విషయం ప్రజలు గమనిస్తున్నారని, రాష్ట్రంలో బి.జె.పి అడుగుడునా అభివృద్ధి పనులకు అడ్డుపడుతుందన్నారు. ఎలాగైనా దొడ్డిదారిన అధికారం చేజిక్కించుకోవాలని బి.జె.పి, బి.ఆరెస్ పార్టీ నాయకులు అబద్దాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నారని, మూసీనది పరివాహక ప్రాంతంలోని రైతులు మూసీ వ్యర్థాల వల్ల అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. గత్యంతరం లేక వ్యవసాయం చేస్తూ రైతులు జీవనం సాగిస్తున్నారని, ఇలాంటి విషయాలు బి.జె.పి నాయకులు గమనించుకుని ప్రజల పక్షాన నిలబడి వారికి న్యాయం చేసేందుకు కృషి చేయాలన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కు సెలవులు

## హమాలీల ధరలపై చర్చలు

### రెండు నెలల ముందే హమాలీలు నోటీసు ఇచ్చినా పట్టించుకోని అధికారులుసీజన్ లో మార్కెట్ బందుతో రైతులకు ఇబ్బందులు

సూర్యాపేట నవంబర్ 17 (ప్రభాతవార్త:

వ్యవసాయ మార్కెట్ కు ఈనెల 18,19 తారీఖులలో అధికారులు సెలవులు ప్రకటించారు. హమాలీల ధరల విషయంలో చర్చలు జరుగుతున్నందున సెలవులు ప్రకటించారు... సీజన్ మొదలు కాకముందే రెండు నెలల ముందే హమాలీలు ధరలు పెంచాలని నోటీసు ఇచ్చినప్పటికీ మార్కెట్ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నేడు సీజన్ లో మార్కెట్ బందు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. మార్కెట్ కు ధాన్యం ఎక్కువగా వస్తుంది... ధాన్యం కర్ణాటక కు కూడ ఎగుమతి చేస్తున్నారు... ఇప్పటికే మార్కెట్ లో బీహార్ కు చెందిన పది బ్యాచ్ లతో లోడ్ లు ఎత్తిస్తున్నారు. మార్కెట్ బందు పెట్టి ధాన్యం కొనుగోలు నిలిపివేయవద్దని రైతులు కోరుతున్నారు..




# తొండ గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపొద్దు

తిరుమలగిరి నవంబర్ 17 (ప్రభాతవార్త.



మండలంలోని తొండ గ్రామాన్ని తిరుమలగిరి మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని అఖిల పక్ష పార్టీ లు డిమాండ్ చే సా రు.ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ప్రజలు సమావేశమైనారు. ఈ సందర్భంగా అఖిల పక్ష నాయకులు పలువురు మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న గ్రామాన్ని మున్సిపాలిటీలో కలిపి అభివృద్ధిని అడ్డుకోవద్దని గ్రామంలో ఎంతో మంది ప్రజలు ఉపాధి కూలి మీదనే ఆధారపడి జీవిస్తున్నారని మున్సిపాలిటీలో విలీనం చేసినట్లైతే ఉపాధి కోల్పోతారు అని చెప్పారు. మున్సిపాలిటీలో కలిపే నిర్ణయాన్ని ఉపసంహరించుకుని గ్రామ ప్రజల జీవనోపాధిని కాపాడలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభ్యుదయ కమిటీ అధ్యక్షుడు నీరటి ప్రవీణ్ కుమార్,భిక్షపతి,కృష్ణ,సాయికుమార్,రమేష్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లంల నాగరాజు,వేల్పుల వెంకన్న, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గొలుసుల మల్లయ్య, నీరటి నవీన్,భూతం రవి,ఉమేష్,సైదులు,శ్రీకాంత్ సీ పి ఎం కార్యదర్శి వెంకటయ్య, సోమయ్య,బీజేపీ నాయకులు వేల్పుల నరేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

నేరేడుచర్ల నవంబర్ 17( ప్రభాతవార్త)

నేరేడుచర్ల మండలంలోని 33 / 11 కెవి దీర్శించర్ల సబ్ స్టేషన్ నుండి 11 కెవి సోమారం ఫీడర్ , 33/11 కెవి ముకుందాపురం సబ్ స్టేషన్ నుండి 11 కెవి ముకుందాపురం , 11కె.వి సోమవారం ఫీడర్ క్రింద గల చెట్ల కొమ్మలనుతొలగించు గాను ఈనెల 18న సోమవారం ఉదయం 8.00నుండి 11 .00గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయము ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని నేరేడుచర్ల ఇంచార్జ్ ట్రాన్స్ కో ఏ ఈ పందిరి శ్రీనివాస్ ఆదివారం తెలిపారు

# స్వాములకు అన్నదానం చేయడం హర్షణీయం

## సూర్యాపేట డిఎస్పి రవి

సూర్యాపేట నవంబర్ 16 (ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో శబరినగర్ నందు నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమం ప్రారంభించిన డిఎస్పి రవిశ్రీ ధర్మ శాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో శబరినగర్ లో అన్ని మాలధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న దానం కార్యక్రమాన్ని ఆదివారం నాడు సూర్యాపేట డిఎస్పి రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలభై రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించే అయ్యప్ప స్వాములకు శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించడం హర్షణీ యమని అన్నారు. పవిత్రమైన కార్తీక మాసంలో ఎటువంటి దానం చేసినా పుణ్యం లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో శ్రీ ధర్మశాస్త్ర సేవాసమితి సభ్యులు యర్రంశెట్టి ఉపేందర్, వెంపటి పురుషోత్తం, అంతటి విజయ్, తోట నర్సయ్య, రాచకొండ కృష్ణ, గొట్టిపర్తి శ్రీకాంత్, ప్రకాష్, దేసోజు నాని తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ (ఎమ్.వి.ఆర్ )ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

.. నూతనకల్.. నవంబర్ 17 (ప్రభాతవార్త..

మండల కేంద్రానికి చెందిన గుండాల లింగయ్య సరిత దంపతులు మృతి చెందగా వారికి ఇద్దరు అమ్మాయిలు. వారు దీనస్థితిలో ఉన్నారని.,వారి ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న ఆదరణ ఎమ్...వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారికి ఆర్థిక సహాయం చేయడంతో పాటు నిత్యావసర సరుకులు ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎం.వి. రావు, జి సుధాకర్, మారగాని రవీందర్, మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఆటోవాలాల కష్టాలు తీరేదేన్నడూ...!

## గిరాకీ లేక రోడ్డున పడ్డ ఆటోవాలాలు ఒకరు ఉరివేసుకొని, ఒకరు గుండెపోటుతో మృతి. కాంగ్రెస్ ఇస్తానన్న రూ.12వేల సాయం ఏది?

బోనకల్: ప్రభాతవార్త.

ఆటోడ్రైవర్లపై దెబ్బ మీద దెబ్బ పడుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచి ఆటోవాలాల బతుకు దీనస్థితిలోకి వెళ్లిపోయింది. మహిళలకు ఉచిత బస్సు స్కీం ప్రవేశపెట్ట దంతో ఆటోల చక్రాలకు బంధనాలు పడ్డాయి. గిరాకీ లేక రోడ్డునప డ్డారు. ఓ వైపు ఇంటి కిరాయిలు.. మరోవైపు వైపు నిత్యావసర వస్తువులు ఆకాశనంటుతున్నాయి. బతకడం కోసం నానాయాతన పడుతున్న ఆటో కార్మికులు.. ఉపాధి లేక తల్లడిల్లుతున్నారు. బండి ఈఎంఐలు చెల్లించడమే గగనంగా మారింది.ఒకరు ఉరివేసుకొని..ఒకరు గుండెపోటుతో మృతి... మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు అమరబోయిన ధనమూర్తి(33) ఆటోపై పదేళ్లుగా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల ఆటో ఈఎంఐలు కట్ట లేక, ఆర్థిక ఇబ్బందులు తాళ్లలేక ఉరి వేసుకొని మృతి



చెందాడు. ధన మూర్తికి భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. చిరునోముల గ్రామానికి చెందిన వేమ గురుమూర్తి(35) పదేళ్లుగా ఆటో డ్రైవ ర్ గా జీవనం కొనసాగిస్తూ, భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడి పోషణ చూసుకునేవాడు. ఆటోపై వచ్చే అంతంత మాత్రం ఆదాయంతో కుటుంబ పోషణ భారమై, నిత్యం మనోవేదనకు గురయ్యేవాడు. సొంత గ్రామం నుండి ఖమ్మంకు సామాన్లు తరలించి దించే సమయంలో ఒక్క సారిగా గుండెలో నొప్పి వస్తుందని కుప్పకూలి అక్కడిక్కడే మృతి చెందాడు. ఇలా వేర్వేరు గ్రామాలకు చెందిన ఆటోకార్మికులు ఆటోగి రాకీ లేక ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల మృతి చెందారు. దీంతో ఇరు కుటుంబాలు రోడ్డునపడ్డాయి. ప్రభుత్వం ఆదుకోవాలని ఇరు కుటుం బాలు వేడుకుంటున్నాయి. కుటుంబ పోషణ భారంగా మారింది. షేక్ మస్తాన్, ఆటో కార్మికుడు, బోనకల్. ఆటో కార్మికులకు రోజువారి ఆదాయం రోజు రోజుకూ తగ్గుతోంది. నిత్యవసర వస్తువుల



ధరలు పెరిగాయి. దీంతో కుటుంబ పోషణ భారంగా మారింది. మండలంలో ఇటీవల మృతిచెందిన ఆటో కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలి. ఆ కుటుంబాల్లో ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆర్థిక భరోసా కల్పించాలి. ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.36 వేలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి.ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యత ఇవ్వాలి. చావలమడుగు వెంకటేశ్వర్లు, ఆటో కార్మికుడు, ముష్టికుంట్ల. మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆటోకార్మి కుల జీవితాలు దుర్భరంగా మారాయి. ఆటో వృత్తిని వదులుకోలేక మరో వృత్తి చేతకాక ఈ వృత్తిలో కొనసాగుతున్నాం. ఆర్థిక ఇబ్బందులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సరిపడ ఆదాయం అందక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాం. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలి. ఇందిరమ్మ ఇళ్లలో ఆటో కార్మికులకు ప్రాధాన్యత కల్పించి, ఇళ్లను మంజూరు చేయాలి.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు

బోనకల్. ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం బంధం శ్రీనివాసరావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుటుంబ సమగ్ర సర్వే పేరుతో నిర్వహిస్తున్న సర్వే కొంత గందరగోళంగా ఉందన్నారు. ప్రజా పాలనను గాలికి వదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో పరిపాలన చేస్తుందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కెసిఆర్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని



హెచ్చరించారు. గ్రామ, మండల స్థాయిలో సిపిఎం మహాసభలు పూర్తయ్యాయని, జిల్లా మహాసభల త్వరలోనే సత్తుపల్లిలో జరగనున్నట్లు తెలిపారు. జిల్లా మహాసభల అనంతరం సిపిఎం ప్రజా పోరాటాలపై దృష్టి పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలలో సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాల నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రాధాన్యత ఇవ్వటం లేదని విమర్శించారు. జిల్లాను సస్యశ్యామలం చేసే ప్రాజెక్టుల గురించి జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్న ఉపయోగం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గళం ఇవ్వాలని అప్పుడే పాలకులు తల ఒగ్గుతారన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు దొండపాడు నాగేశ్వరరావు మండల కార్యదర్శి కిలారి సురేష్ నాయకులు జొన్నలగడ్డ సునీత, గుడ్డురి ఉమ, కేతినేని నాగేశ్వరరావు, మర్రి తిరుపతిరావు, కోట నాగరాజు, పసుపులేటి నరేష్, తుళ్లూరు రమేష్, కందికొండ శ్రీనివాసరావు, దొప్ప కొరివి వీరభద్రం, తెల్లాకుల శ్రీనివాసరావు, గుడిపూడి వెంకటేశ్వర్లు, కొమ్మినేని నాగేశ్వరరావు, చట్టు వీరబాబు, గుగులోతు నరేష్ పాల్గొన్నారు.

# అందరికీ వినియోగపడేలా క్లబ్ సేవలు

## నిలుస్తాం రిక్రియేషన్ క్లబ్ చైర్మన్ దొండపాటి

మధిర నవంబర్ 17 ప్రభాతవార్త

దశాబ్దాల కాలం నుండి మధిర పట్టణంలో వివిధ దశల్లో వేడుకలకు కేంద్రంగా ఉన్న రిక్రియేషన్ క్లబ్బును సామాన్య మత తరగతి మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దామని క్లబ్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపం ఆధునికరణ పనుల అనంతరం తిరిగి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి, రామనాథం, జిల్లా రంగస్థలం కళాకారుల సంఘం చైర్మన్ పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, 22వ వార్డు కౌన్సిలర్ కట్టా గాంధీ, చావా రామకృష్ణ, లగడపాటి పుల్లారావు, ములకలపల్లి మోహన్ రావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో నాలుగు దశాబ్దాల క్రితం రిక్రియేషన్ క్లబ్ గా ఉన్న ఈ భవనాలను ప్రజలందరికీ వివిధ వేడుకలకు సామాజిక కార్యక్రమాలకు ప్రజాహిత కార్యక్రమాలకు ఉపయోగించుకునే విధంగా సభ్యుల సహకారం దాతల తోడ్పాటు సమిష్టి గా ఆధునిక సౌకర్యాలతో పునర్నిర్మాణం చేసినట్లు తెలిపారు. అన్ని సామాజిక వర్గాలకు ఈ క్లబ్ కళ్యాణ మండపం సాధారణ అద్దె ప్రాతిపదికన ముందు సంప్రదించిన వారికి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అలాగే జీవితకాల కమిటీ సభ్యుల ప్రయోజనాలతో పాటు సామాజిక కార్యక్రమాలను నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందని, దీనిలో భాగంగా మండల పరిధిలో వైద్య విద్యతోపాటు ఇతర ఉన్నత విద్యలలో సీట్లు సాధించి ఆర్థిక తోడ్పాటు కోసం ఎదురుచూస్తున్న వారికి తమ వంతు



సహకారం అందించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. అలాగే చారిత్రక నేపథ్యం కలిగిన మధిర నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కళ్యాణ మండపం అందరికీ ఉపయోగపడేలా తీర్చిదిద్దడం అభినందనీయమని చైర్ పర్సన్ మొండితో కలత జయకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు శాశ్వత సభ్యులు కళ్యాణపు పుల్లారావు,సూరిబాబు రెడ్డి,ములకలపల్లి సరోజిని,చల్లా సత్యనారాయణ,కొంక రమేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మహిళ అఘోరి ఆశీర్వాదం తీసుకున్న మల్లు నందిని

మధిర నవంబర్ 17 ప్రభాతవార్త



తెలంగాణ ఆంధ్ర ప్రాంతాలలో సంచరిస్తూ ఆలయాలను సందర్శిస్తూ వస్తున్న మహిళ అఘోరి ఆదివారం మధిర పట్టణంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైంది. కొత్తగా నిర్మాణం చేపడుతున్న ఆసుపత్రి భవనానికి నిర్వహిస్తున్న పూజల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని అఘోరి కి స్వాగతం పలికి పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్కడి నుండి అవ్వ వెళ్లిపోయారు. ఈ కార్యక్రమానికి అఘోరి వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న పట్టణానికి చెందిన పలువురు పెద్ద ఎత్తున నిర్మాణ భవన ప్రాంగణానికి చేరుకున్నారు.

# ఘనంగా ఆర్యవైశ్యుల వనసమారాధన

ఎర్రుపాలెం, నవంబర్ 17, ప్రభాతవార్త:



మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జమలాపురం తోటలో వనసమారాధన ఘనంగా నిర్వహించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పసుమర్తి చంద్రరావు, వనమా సూరి, చారుగుండ్ల నర్సింహామూర్తి హాజరయ్యారు. వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఆతర్వాత ఆర్యవైశ్యులంతా సామూహిక వనభోజనాలు చేశారు. అనంతరం వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు దూపకుంట్ల వెంకట అప్పారావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొప్పు పరమేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు దొడ్డా అశోక్, మండల ఆర్యవైశ్య కార్యదర్శి మునగలూరి మురళీధర్‌రావు పాల్గొన్నారు. కేతేపల్లి ఫణికుమార్ ఈ వనభోజనాలకు వితరణ చేశారు. తోటను ఉచితంగా ఇచ్చిన వాసిరెడ్డి దుర్గాప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# సీఎం సభను విజయవంతం చేయాలి

## -మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

జనగామ టౌన్, నవంబరు 17 (ప్రభాతవార్త) : ఈనెల 19వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న సందర్భంగా, తెలంగాణకు దొరల పాలన విముక్తి అయ్యి ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించడంలో, ప్రజల ఆశయాలక అనుగుణంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని, అందుకే ఈ ప్రభుత్వం ఏరపడిన డిసెంబరు3న ప్రజా విజయోత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. విజయోత్సవంలో భాగంగా ఈ ప్రజా ప్రభుత్వం సంవత్సర కాలంలో ప్రజలకు అందించిన సేవా పథకాలలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం సందర్భంగా ఇప్పటివరకు 1.10కోట్ల మంది మహిళలు లబ్ధిపొందారన్నారు. అలాగే




రూ.500లకు వంటగ్యాస్ సిలిండర్, 25లక్షల కుటుంబాలకు నెలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, 2లక్షల రతు రుణమాఫీ కింద 18వేలకోట్లు మాఫీ చేశామన్నారు. అదేవిధంగా అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే 50వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ప్రభుత్వం ఏర్పడక ముందు ప్రజలకు ఏ హామీలు ఐతే ఇచ్చారో అవి పూర్తి చేసుకొని రాబోయే రోజుల్లో ఏం చేయబోతున్నారు చెప్పడానికే మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలవద్దకు వస్తున్నారని తెలిపారు. ఈనెల 19న మంగళవారం జరిగే ప్రజాసభలో వాటిని వివరిస్తారన్నారు. ప్రజా విజయోత్సవాలు ఈనెల 14నుంచి డిసెంబరు 9వరకు జరుగుతాయన్నారు. ఈ ప్రజా సభను విజయవంతం చేయాలని, జనగామ జిల్లానుంచి కార్యకర్తలు, నాయకులను ప్రజలను మహిళా నాయకురాలు, యూత్‌కాంగ్రెస్ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు రావాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డా.రాజమౌళి,మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పార్టీ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, నర్మెట, బచ్చన్నపేట మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, బాల్‌ర్రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, ఉపాధ్యక్షురాలు పిస్సింటి కావ్యశ్రీరెడ్డి, మైనార్టీసెల్ అధ్యక్షులు జాఫర్ షరీఫ్, జమాల్ షరీఫ్, కౌన్సిలర్ గాదెపాక రామచంద్రం, వంగాల మల్లారెడ్డి, ఎస్సీ సెల్ స్టేట్‌సెక్రటరీ మిద్దెపాక సిద్దులు, భాస్కర్, గొలుసుల దుర్గేష్, మల్లారెడ్డి, మోటె శ్రీనివాస్, బాలరాజు, కుమార్, కృష్ణ, సక్కుబాయి, ప్రవీన్, సంజీవరెడ్డి, సోమయ్య, స్టాలిన్, పర్వతాలు పాల్గొన్నారు.

## నునావత్ రాజశేఖర్‌కు డాక్టరేట్

పాలకుర్తి, నవంబరు 17 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలంలోని బొమ్మెర గ్రామానికి నునావత్‌రాజు-లలిత దంపతుల కుమారుడు నునావత్ రాజశేఖర్ డెవలప్మెంట్ అండ్ వ్యాలిడేషన్ ఆఫ్ అనలైటికల్ మెతడ్స్ ఫర్ ది క్వాంటిఫికేషన్ ఆఫ్ సింథటిక్ అనలాగ్స్ విజ్.. ఇంప్యూరిటీ ప్రొఫైలింగ్ ఇన్ హెర్బల్ ఫార్ములేషన్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను జెఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, మైసూరు, ఫార్మాసూటికల్ అనాలసిస్ విభాగంలో డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. జెఎస్ఎస్ కళాశాలలోని ప్రొ.డా.కృష్ణవేణి నాగప్పన్ ఆధ్వర్యంలో సీనియర్ రీసెర్చ్ ఫెలోగా ఆయన తన పరిశోధనలు చేశారు. హెర్బల్ అండ్ డైటరీ ప్రొడక్ట్స్ కల్తీలో వాడబడే హానికారక రసాయనాలను గుర్తించే విధానం, వాటి మోతాదును కనుగొనే విధానాన్ని రాజశేఖర్ అభివృద్ధి చేశారు. రాజశేఖర్ వ్రాసిన ఆర్టికల్స్ అంతర్జాతీయ సైంటిఫిక్ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ పొందినందుకు రాజశేఖర్‌ను గ్రామస్తులు, మిత్రులు అభినందించారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆరుగ్యారంటీలు పెద్దమోసం

### -బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్

రఘునాథపల్లి, నవంబరు 17 (ప్రభాతవార్త) :



ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని బీజేపీరాష్ట్రకార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అని చెప్పి మోసం చేసి గద్దెనెక్కడం జరిగిందని, ఒక్క గ్యారంటీ కూడా తీర్చలేని స్థితిలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఉందని, రైతుల రుణమాఫీ వందశాతం పూర్తి చేయాలన్నారు. రైతులు పండించిన పంట సేకరించడంలో పూర్తిగా కాంగ్రెస్‌ప్రభుత్వం విఫలమైందన్నారు. సన్నధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2028సంవత్సరంలో బజేపీ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని, విద్య, వైద్యరంగంలో అనేకమైన ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయలేక పోతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అధికసీట్లు గెల్చుకుంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు, జిల్లా కార్యదర్శి మంద వెంకటేశం, సీనియర్ నాయకులు వల్లపు తిరుమల్‌ప్రసాద్, యామంకి కొమురెల్లి, యువమోర్చ జిల్లా కార్యదర్శి బోళ్ల అఖిల్, దళిత మోర్చ మండల అధ్యక్షుడు ఉడుగుల మహేష్, వీరోజీ, సుబ్బారెడ్డి, సంపత్, చంద్రమౌళి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్ష, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుపై ఎలుగుబంటి దాడి

పాలకుర్తి, నవంబరు 17 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలం అయ్యంగారిపల్లి గ్రామశివారు రేగులగడ్డకు చెందిన రైతు ముస్కు నారాయణ ఆదివారం తెల్లవారుజామున తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లుతున్న సమయంలో ఎలుగుబంటి ఒక్కసారిగా దాడిచేయడంతో తలపై భాగంలో తీవ్రంగా గాయాలై ప్రాణాపాయ స్థితిలో ఉండడంతో వెంటనే ఎంజీఎంకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎలుగుబంటి చుట్టుపక్కల గ్రామాల పరిసరాలలో గత కొద్దిరోజులుగా తిరుగుతుండడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఫారెస్ట్ అధికారులు నిఘా పెట్టి ఎలుగుబంటిని బంధించాలని ఈసందర్భంగా రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

బచ్చన్నపేట, నవంబరు 17 (ప్రభాతవార్త) :



బీజేపీ పార్టీ సభ్యత్వనమోదును వేగవంతం చేయాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి అధ్యక్షతన సంస్థాగత ఎన్నికల కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోవు స్థానిక ఎన్నికల్లో అన్నిగ్రామాలలో మనపార్టీ నుంచి అభ్యర్థులు పోటీ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రజలకు మన కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు వివరించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీలను ఏ ఒకనకదానిని అమలు చేయడంలో విఫలమైనారని అన్నారు. రాబోయే జమిలి ఎన్నికల్లో రాష్ట్రంలో కూడా అధికారంలోకి రాబోతున్నామని, ప్రతీ గ్రామంలో క్రియాశీల సభ్యత్వాలను పెంచాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, మండల ఉపాధ్యక్షులు పెండెం నాగేష్, బీజెవైఎం మండల ఉపాధ్యక్షులు గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, బూత్ అధ్యక్షులు రమేష్, రాంబాబు, శ్రీను, మల్లేశం, భాస్కర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి

పాలకుర్తి, నవంబరు 17 (ప్రభాతవార్త) : పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామ యువజన నాయకుడు దయ్యాల అనిల్-కవిత వివాహం సందర్భంగా నూతన వధూవరులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కురి శ్రీనివాసరావు, మల్లంపల్లి బీఆర్ఎస్‌గ్రామ పార్టీ అధ్యక్షులు పోశాల వెంకన్న, నాయకులు బానోతు మహేందర్‌నాయక్, లకావత్ నాగరాజు, ఎడవెల్లి రమేష్, మల్లేశ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## హత్యకేసులో నిందితుడు అరెస్టు

రఘునాథపల్లి, నవంబరు 17 (ప్రభాతవార్త) : హత్యకేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లుఎస్ఐ దూదిమెట్ల నరేష్‌యాదవ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికిచెందిన పర్వత మహేందర్ అదే గ్రామానికి చెందిన గంపల పరశురాములును ఈనెల 14న అర్ధరాత్రి కత్తితో దాడిచేసి అతికిరాతకంగా హత్యచేశాడు. ఈ మేరకు మృతుడి భార్య సంధ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా 14రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీకి మండల అధ్యక్షుడి రాజీనామా

రఘునాథపల్లి, నవంబరు 17 (ప్రభాతవార్త) :



రఘునాథపల్లి కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్ తన అధ్యక్ష పదవితో పాటు కాంగ్రెస్‌పార్టీకి కూడా రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్‌పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికోసం పనిచేశానని, ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన కడియం శ్రీహరి తన అనుచరులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, సీనియర్లకు పార్టీలో సముచిత స్థానం ఇవ్వడంలేదని, అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నానని ఆయన తెలిపారు. తాను ఏ పార్టీలో పనిచేస్తానో త్వరలోనే తన అభిప్రాయాన్ని పాత్రికేయుల సమక్షంలో తెలుపుతానని ఆయన తెలిపారు

## గ్రూప్ 3 పరీక్షలకు 188 మంది అభ్యర్థులు డుమ్మా

మల్యాల/ప్రభాత వార్త

గ్రూప్ 3 పరీక్షల సందర్భంగా మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఎన్ఎస్వి కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 288 మంది అభ్యర్థులకు గాను కేవలం 100 మంది మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు, పరీక్ష కేంద్రం కు సమయానికి ఇద్దరు అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో వారిని నిరాకరించారు, కాగా రెండు పూటలా జరిగిన ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి, మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు, మల్యాల తహసీల్దార్ మునీందర్ పర్యవేక్షించారు,


# స్వర్ణగిరి క్షేత్రంలో అఖండ వైకుంఠ నారాయణ మోక్ష దీపారాధన

## వైభవ తీర్థంగా స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవం

*భువనగిరి రూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త :*

క్రోధినామ సంవత్సరం, దక్షిణాయణం, శరత్ ఋతువు, కార్తీక మాసం, కృష్ణపక్షం, విదియ, ఆదివారము, చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించి శ్రీ మహలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి





గోపృష్ట దర్శనం అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చకులు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకొని వచ్చి అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. కార్తీక మాసం రోహిణి నక్షత్రం సందర్భంగా శ్రీ మదన వేణుగోపాల స్వామి వారికి నవ కలశ పంచామృతాభిషేక సేవను విశేషంగా పూర్తిచేసి జగదేక సార్వభౌముడైన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పట్టు పీతాంబరాలు ధరింపజేసి నువ ర్ణభరిత వజ్రా భర ణాల తో, సుగంధభరిత పుష్ప మాల లతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు తిలకించి, అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు నాలుగు వేల మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పితృదేవతల తృప్తి కొరకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో 21 అడుగుల ఎత్తు గల అఖండ వైకుంఠ నారాయణ మోక్ష దీపాన్ని ప్రతిష్ఠించగా కార్తీక మాసం ఆరంభం నుండి ప్రతిరోజు భక్తులు అఖండ వైకుంఠ నారాయణమోక్ష దీపారాధన లోఅధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.

# వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం





*బీబీనగర్ నవంబర్ 17 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులో గల బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో మోనిక ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ తూడి సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురు స్వాముల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా పడిపూజలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పడిపూజ నిర్వాహకులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లను శాలువతో సన్మానించి, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, గడ్డం బాల్ రెడ్డి, పిఎసిఎస్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, పాలకూర శ్రీనివాస్ గౌడ్, వనం శ్రీశైలం గౌడ్, గూడూరు నిఖిల్ రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

# భువనగిరి మున్సిపాలిటీకి 3 కోట్ల63 లక్షలతో శంకుస్థాపనలు

## డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ఎమ్మెల్యే :కుంభం

*భువనగిరి రూరల్ నవంబర్ 17ప్రభాతవార్త*

:పట్టణంలోని పలు వార్డులలో 3.63 లక్షల తో పలు అభివృద్ధి పనులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. పట్టణంలో 9, 26, 8, 5,6, 7 19, 32, 34, 17, 18 వార్డులలో డ్రైనేజీ, సిసి రోడ్ల, కమ్యూనిటీ హాల్ తో పాటు వివిధ రకాల పనుల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. డ్రైనేజీ జామ్ అయినప్పుడు క్లియర్ చేయడానికి మొట్టమొదటిసారిగా భువనగిరి మున్సిపాలిటీకి 40 లక్షలతో జట్టింగ్ మిషన్ ను తీసుకురావడం జరిగిందన్నారు. వార్డులలో ఏవైనా సమస్యలను ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ మూసి ప్రక్షాళన, సుందరీకరణ పై అనేక రాద్ధాంతాలు చేస్తున్నారని అభివృద్ధిని చూసి ఓర్వలేక అనేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని,



ప్రజలందరూ గమనించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, మైనార్టీ నాయకుడు ఆవేస్ చిస్తీ, పీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, కౌన్సిలర్ ఈరపాక నర్సింహా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నరసింహా, నాయకులు బర్రె నరేష్, శ్రీకాంత్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు

## ఎబిసిడి వర్గీకరణ అమలు ఎవ్వరూ అడ్డుకోలేరు

**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మాదిరిగానే ఎస్సీ వర్గీకరణ కూడ న్యాయబద్ధమైనదిమాదిగ బిడ్డలు ఆందోళన చెందవద్దు.**

**.తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**

*సూర్యాపేట నవంబర్ 17 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల పక్షపాతని, మాదిగలకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో న్యాయం జరుగుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీల ఎబిసిడి వర్గీకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఆదివారం నాడు జిల్లా కేంద్రం లోని శ్రీలక్ష్మి గార్డెన్స్ నందు జరిగిన ఎస్సీ ల ఎబిసిడి వర్గీకరణ పై సూర్యాపేట జిల్లా మాదిగల సమాలోచన సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీల ఎబిసిడిల వర్గీకరణ పోరాటం గత మూడు దశాబ్దాల నుండి జరుగుతుందని, దేశపు అత్యున్నత న్యాయస్థానం వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని అన్నారు. ఎబిసిడి వర్గీకరణ. ద్వారా దళితులలోని పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల పక్షపాతని ఆయన చెప్పారు. ఉస్మానియా మహిళా కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టారని, పిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించారని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే సిఎం రేవంత్ రెడ్డి ఎబిసిడి వర్గీకరణ పై అసెంబ్లీ లో ప్రకటన చేసిన దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు.

# -పరీక్షా కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్

## -పేపర్-1 3044,పేపర్-2 2930 మంది హాజరు

*మిర్యాలగూడ, నవంబర్ 17 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను ఆదివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును, పరీక్షల నిర్వహణ కొరకు చేసిన ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ, మండలంలోని 28 పరీక్షా కేంద్రాలలో నారాయణ జూనియర్కళాశాల, కెఎల్ఎన్ జూనియర్కళాశాల, సాకేత జూనియర్ కళాశాల, కేశవానగర్కాలనీలో శ్రీచైతన్యపాఠశాల, శ్రీనివాస్నగర్లోని మహాత్మాజ్యోతిబాపూలే బిసి





గురుకులపాఠశాల, సినాప్స్ జూనియర్ కళాశాల, అవంతీపురంలోని శ్రీ ప్రకాష్పబ్లిక్ స్కూల్, గిరిజన గురుకుల పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిఅక్కడ ఏర్పాట్లను తనిఖీ చేసి శాంతిభద్రతలకు ఎలాంటి ఆటంకం కలగకుండా 144సెక్షన్ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అయా కేంద్రాల్లోమొత్తం 7798 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా పేపర్-1 పరీక్షకు 3044 అభ్యర్థులు హాజరు కాగా పేపర్-2 2930 మందిఅభ్యర్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. రెండు గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. ఈనెల 18న సోమవారం ఉదయం 9-30గంటల నుండి మధ్యాహ్నం 12:30గంటల వరకు పేపర్-3 పరీక్ష జరగనుందని, అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సిసి కెమెరాల నిఘాతో పాటు భారీపోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబులున్నారు.